



వికలాంగుడికి పెన్షన్ అందజేస్తున్న సచివాలయ కార్యదర్శి

పింఛన్ల పండగ

ఉత్సాహంగా సాగిన పంపిణీ



పెంచిన పింఛను పొందిన ఆనందంలో...

ఉదయం 5.30 గంటల నుంచే ప్రారంభం

- రాత్రి ఏడు గంటలకల్లా 95.15 శాతం పంపిణీ
- లబ్ధిదారుల్లో సంతోషం
- గడచిన మూడు నెలల ఎరియర్స్‌తో కలిపి 7,000 చొప్పున అందజేత
- లబ్ధిదారుల్లో సంతోషం
- అప్పుఘర్ వద్ద కార్యక్రమానికి మంత్రి రాంప్రసాద్‌రెడ్డి హాజరు
- నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, కూటమి నేతల చేతుల మీదుగా పంపిణీ

విశాఖపట్నం, జూలై 1 (ఆంధ్రజ్యోతి): నూతనంగా కొలువుదీరిన కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లపై ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. ఇప్పటివరకూ ఇస్తున్న రూ.3 వేలను రూ.4 వేలు చేయడంతోపాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన వెయ్యేసి రూపాయలతో కలిపి సోమవారం లబ్ధిదారులకు రూ.7 వేల చొప్పున అందజేసింది. ఉదయం 5.30 గంటలకు ప్రారంభమైన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం సాయంత్రం వరకూ పండుగలా సాగింది. నగరంలో ఉదయం, మధ్యాహ్నం కొంతసేపు సర్వర్ మొరాయించినా సాయంత్రం ఏడు గంటల సమయానికి జిల్లాలో 1,64,150 మందికిగాను 1,56,147 మందికి (95 శాతం) పింఛన్లు అందజేశారు. మొత్తం రూ.112,21,86,500లకుగాను రూ.106,78,02,500 పింఛనుదారులకు అందజేశారు. జూలై ఒకటో తేదీ...సోమవారం ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో జిల్లా ... మిగతా 6వ పేజీలో

సోమవారం రాత్రి ఏడు గంటల వరకు పింఛన్ల పంపిణీ వివరాలు

మండలం/జోన్	మొత్తం	పంపిణీ పింఛన్లు	శాతం
భీమునిపట్నం	6,191	5,968	96.4
ఆనందపురం	8,821	8,449	95.78
పద్మనాభం	8,014	7,502	93.61
పెందుర్తి	4,243	3,995	94.16
జోన్-1	20,378	19,510	95.74
జోన్-2	15,389	14,685	95.43
జోన్-3	16,014,	15,012	93.74
జోన్-4	27,427	26,180	95.45
జోన్-5	32,182	30,518	94.83
జోన్-6	16,767	16,018	95.53
భీమిలి అర్బన్	8,724	8,310	95.25

ఊహకందనిది



ఈ ఆనందం ఊహకందనిది.ప్రతి నెలా రూ.6వేలు పింఛను వస్తుందంటే దివ్యాంగులకు కనీస అవసరాలు తీరుతాయనడంలో సందేహం లేదు. అందరిలాగే మేమూ ఏదో ఒక ఉద్యోగం చేసి సంపాదించుకుంటున్నట్టే ఉంటుంది. మా సంతోషం పట్టలేనంతగా ఉంది. మా తోటి మిత్రులు కూడా చాలా ఆనందంగా ఉన్నారు. చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు.

- డి.జితేంద్ర, దివ్యాంగుడు, విశాఖపట్నం

ఎవరిపైనా ఆధారపడనక్కరలేదు



ఒక్కసారిగా పింఛన్ రెట్టింపు అయినందుకు చాలా ఆనందంగా ఉంది. నెలకు అయ్యే ఆహారం ఖర్చుకు ఇక ఎవరిపైనా ఆధారపడాల్సిన అవసరం ఉండదు. సమాజంలో మేం కూడా గౌరవంగా బతకగలం. పిల్లల చదువుకు కూడా ఒక భరోసా లభించినట్టయ్యింది. చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు.

- బోయ భాగ్యలక్ష్మి, దివ్యాంగురాలు, ఎంవీపీ కాలనీ

సంతోషంగా జీవితం గడుపుతాను



మమ్మల్ని అందరూ చిన్నచూపు చూస్తారు. కానీ చంద్రబాబునాయుడు మాలాంటి వారికి ఆరు వేల రూపాయలు పింఛన్ ఇస్తానని చెప్పి, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. సోమవారం ఉదయం ఆరున్నరకే సచివాలయ సిబ్బంది మా ఇంటికి వచ్చి పింఛన్ అందజేశారు. ఈ ఆరు వేలతో సంతోషంగా జీవనం సాగుతుంది. **- మజ్జి హేమలత, దివ్యాంగురాలు**

హామీ నెరవేర్చిన ఘనత చంద్రబాబుకే దక్కింది



ఎన్నికల హామీలో భాగంగా పింఛన్ పెంచుతానని చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే నెరవేర్చిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కింది. గత ప్రభుత్వ హయాంలో పింఛను పెంచుతానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి...ఐదేళ్లపాటు కొద్దికొద్దిగా పెంచారు. కానీ చంద్రబాబునాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచిన పింఛను మొత్తం ఒకేసారి అందించారు. పింఛను మొత్తం పెంచడం వల్ల మాలాంటి వారికి ఆర్థికంగా భరోసా లభించింది.

- ఎం.పద్మావతి, కొత్తపాలెం



అప్పుఘర్ వద్ద పింఛన్ పంపిణీ చేస్తున్న రవాణా శాఖా మంత్రి రాంప్రసాదరెడ్డి. చిత్రంలో తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఇతర నేతలు ఉన్నారు



పద్మనాభంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



మహారాణిపేట ప్రాంతంలోని దండబజార్‌లో పింఛన్ పంపిణీ చేస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

కొత్తగా ఆరోగ్యశ్రీ కార్డులు

- జిల్లాలో 4.84 లక్షల మంది లబ్ధిదారులకు అందించే ఏర్పాట్లు
- ఎన్‌టిఆర్ ఆరోగ్య సేవగా వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పేరు మార్పు

విశాఖపట్నం, జూలై 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత మెరుగ్గా అమలు చేయడంపై దృష్టిసారించింది. గత ప్రభుత్వం నెట్‌వర్క్ ఆస్పత్రులకు భారీగా బకాయిలు పెట్టడంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు బకాయిలకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించారు. వీటిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నది. అదే సమయంలో ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా లబ్ధిదారులకు గత ప్రభుత్వం కొత్త కార్డులను మంజూరు చేసింది. వాటి స్థానంలో నూతన కార్డులను మంజూరు చేయాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ పథకాన్ని వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంగా అమలు చేస్తున్నారు. నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వం ఈ పథకానికి ఎన్‌టీఆర్ ఆరోగ్య సేవగా పేరు మార్చింది. అందుకు అనుగుణంగానే కార్డులను మార్చే ఏర్పాట్లను అధికారులు చేస్తున్నారు. కొద్దిరోజుల కిందట పంపిణీ చేసిన ఆరోగ్యశ్రీ కార్డులో అప్పటి సీఎం జగన్‌తోపాటు ఆయన తండ్రి ... మిగతా 6వ పేజీలో

పోక్సో కేసు నిందితులపై రౌడీషీట్

- ప్రతిపాదనలు పంపాల్సిందిగా సీపీ ఆదేశం
- గంజాయి రవాణా మార్గాల్లో డైనమిక్ చెక్‌పోస్టులు ఏర్పాటు



ఎస్‌ఐ అంతకంటే పైస్థాయి అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీ బాగ్చీ

విశాఖపట్నం, జూలై 1 (ఆంధ్రజ్యోతి): పోక్సో కేసుల్లో ప్రమేయం కలిగివున్నవారిపై రౌడీషీట్ తెరిచేందుకు వీలుగా ప్రతిపాదనలు పంపాలని సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశించారు. సీపీగా సోమవారం బాధ్యతలు చేపట్టిన అనంతరం నగరంలోని ఎస్‌ఐ అంతకంటే పైస్థాయి అధికారులతో ఆయన సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలోని ... మిగతా 6వ పేజీలో

మాటలు చెప్పను.. చేతల్లో చూపిస్తాను

నిరంతరం అందుబాటులో ఉంటా
సమస్యలుంటే 7995095799 నంబర్‌కు ఫోన్ లేదా మెసేజ్ చేయండి



పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న శంఖబ్రత బాగ్చి

- పోలీసులు అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
- నిజాయితీగా పనిచేయాల్సిందే... లంచగొండితనం, నిర్లక్ష్యాన్ని సహించేది లేదు
- డ్రగ్స్, గంజాయి సమస్యపై దృష్టి
- విశాఖ సీపీగా పనిచేయడం గర్వంగా ఉంది
- నగరంతో నాకు ప్రత్యేక అనుబంధం
- నూతన సీపీ శంఖబ్రత బాగ్చి

విశాఖపట్నం, జూలై 1 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్‌గా పనిచేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని శంఖబ్రత బాగ్చి అన్నారు. సోమవారం సీపీగా బాధ్యతలు చేపట్టిన ఆయన అనంతరం విలేకరులతో మాట్లాడారు. విశాఖ సీపీగా పనిచేస్తున్నందుకు గర్వంగా ఉందని, తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. స్వతహాగా వైద్యుడినైన తనకు జాతీయ వైద్యుల దినోత్సవం రోజునే సీపీగా బాధ్యతలు స్వీకరించే అవకాశం దక్కిందని సంతోషం వ్యక్తంచేశారు. విశాఖ నగరంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. 2001లో జమ్మలమడుగు ఏఎస్పీగా పనిచేస్తుండగా తనకు వివాహమైందన్నారు. ఆ సమయంలో హనీమూన్‌కు ఎక్కడకు వెళ్లాలనే చర్చ వచ్చిందని, స్నేహితులు కొందరు స్విట్జర్లాండ్ అని, మరికొందరు నేపాల్ అని సలహాలిచ్చినా, ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని దేశంలో ఉత్తమ ప్రాంతానికి తీసుకువెళతానని తన భార్యకు చెప్పి విశాఖ తీసుకువచ్చానని గుర్తుచేసుకున్నారు.

విశాఖ నగరంలో సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని బాగ్చి అన్నారు. డ్రగ్ అండ్ నార్కోటిక్స్ సమస్య ... మిగతా 6వ పేజీలో



ఫిర్యాదు చేయాల్సిన ఫోన్ నంబరును చూపిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చి

విమానాశ్రయంలో డీజీ యాత్ర

- అందుబాటులోకి వచ్చిన కొత్త సౌకర్యం
- ఇకపై క్షణాల్లో చెక్ ఇన్

విశాఖపట్నం, జూలై 1 (ఆంధ్రజ్యోతి): **విశాఖపట్నం విమానాశ్రయంలో ప్రయాణికులకు 'డిజి' యాత్ర అనే కొత్త సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. చెకింగ్ పాయింట్ల వద్ద సమయం వృథా కాకుండా అతి తక్కువ సమయంలో ప్రాసెస్ పూర్తి కావడానికి ఇది దోహదపడుతుంది. ఇది ఒక అప్లికేషన్ (యాప్). ప్రయాణికులు ఒకసారి డౌన్‌లోడ్ చేసుకుంటే సరిపోతుంది. ఆ యాప్‌లో ఆధార్, ఇతర వివరాలు నమోదుచేయాలి.**

సాధారణంగా విమానాశ్రయంలోకి ప్రవేశించే ముందే సెక్యూరిటీ వద్ద ఆధార్, బోర్డింగ్ పాస్ అన్నీ చూపించాలని సిబ్బంది కోరతారు. వాటిని చూశాకే లోపలకు అనుమతి ఇస్తారు. ఆ తరువాత ఏ విమానం ఎక్కాలో ఆ కౌంటర్ ముందు క్యూలో నిల్చోవాలి. అక్కడ మళ్లీ బోర్డింగ్ పాస్, ఆధార్, లగేజీ అన్నీ ఇవ్వాలి. ఆ తరువాత అక్కడి నుంచి చెక్ ఇన్ కౌంటర్ వద్ద వస్తువులన్నీ అప్పగించాలి. అక్కడ క్లియరెన్స్ అయ్యాక అప్పుడు సంబంధిత సిటింగ్ లాంజ్‌లోకి అనుమతిస్తారు. విమానం వచ్చాక ఆ గేటు ద్వారా మళ్లీ బోర్డింగ్ పాస్ తనిఖీ చేసి పంపిస్తారు. ప్రతిచోటా అన్ని కార్డులు చూపించాలి. డిజి యాత్రలో అవన్నీ అవసరం ఉండవు. యాప్‌లో పూర్తి వివరాలు ఉంటాయి కాబట్టి...డిజి యాత్ర మిషన్ ముందు నిల్చోగానే అది ముఖాన్ని ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ (ఎఫ్ఆర్‌టీ)ద్వారా గుర్తించి ఓకే చేస్తుంది. మ్యాచ్ కాకపోతే రిజెక్ట్ చేస్తుంది. ఇదంతా క్షణాల్లో జరిగిపోతుంది. ఆధార్ కార్డు చూపించాల్సిన అవసరమే ఉండదు. అక్కడ వచ్చే స్లిప్ తీసుకొని మిగతా ప్రాసెస్ అంతా టకటకా పూర్తి చేసుకుంటూ పోవచ్చు. పెద్దగా వేచి ఉండాల్సిన అవసరం ఉండదు. ఈ సదుపాయం ప్రస్తుతం దేశంలోని 14 విమానాశ్రయాల్లో అమలు చేస్తున్నారు. అందులో విశాఖపట్నం కూడా ఒకటి. ప్రస్తుతం ట్రయల్ రన్‌లో ఉంది. నాలుగు కౌంటర్లు ఏర్పాటుచేశారు. డిమాండ్‌ను బట్టి మరిన్ని పెడతారు. ప్రయాణికులు రాగానే యాప్ డౌన్‌లోడ్ చేయించి, వివరాలన్నీ నమోదు చేయిస్తున్నారు.ఇందులో ప్రతిచోట ఐడీ కార్డులు చూపించాల్సిన అవసరం ఉండదు. అదే సౌలభ్యం.



ఎయిర్‌పోర్ట్‌లో అమలవుతున్న ఎఫ్ఆర్‌టీ విధానం

మహిళల రక్షణకు ఇంటర్నల్ కమిటీలు

- పది మందికి మించి మహిళా ఉద్యోగులు ఉన్న ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో ఏర్పాటు చేయాల్సిందే
- లేనిపక్షంలో రూ.50 వేల జరిమానా
- జిల్లా స్థాయి ఫిర్యాదుల కమిటీ చైర్‌పర్సన్ డాక్టర్ పి.ఉష

విశాఖపట్నం, జూలై 1 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మహిళా ఉద్యోగుల రక్షణకు ఇంటర్నల్ కమిటీలను ఏర్పాటుచేయాలని జిల్లా స్థాయి ఫిర్యాదుల కమిటీ (డిస్ట్రిక్ట్ లోకల్ కంప్లయింట్స్ కమిటీ) చైర్‌పర్సన్ డాక్టర్ పి.ఉష ఆదేశించారు. అధికారులు కమిటీని ఏర్పాటు చేయకపోతే రూ.50 వేల జరిమానా విధిస్తామన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్ర మం అనంతరం జిల్లా అధికారులతో ఆమె సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పనిచేసే మహిళా ఉద్యోగులకు సురక్షితమైన పని వాతావరణాన్ని కల్పించేందుకు, లైంగిక వేధింపుల నుంచి రక్షించడానికి 2013లో చట్టం వచ్చిందన్నారు. ఈ చట్టం ప్రకారం పది మందికి మించి సిబ్బంది ... మిగతా 6వ పేజీలో



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ పి.ఉష

కొత్త క్రిమినల్ చట్టాల ప్రకారం తొలి కేసు నమోదు

విశాఖపట్నం, జూలై 1 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా జూలై ఒకటో తేదీ నుంచి అమలులోకి వచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలు (భారత్ న్యాయ సంహిత) ప్రకారం విశాఖ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తొలి కేసు సోమవారం నమోదైంది. కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మానగర్‌లో తన ఇంటి వద్ద పార్కింగ్ చేసిన నాలుగు బైక్‌లను గుర్తుతెలియని కొందరు దహనం చేశారని నీలాపు ఉమాశంకరరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒక అనుమానితుడిని చూశానని చెప్పడంతో పోలీసులు అదే ప్రాంతానికి చెందిన దశమంతుల కామేష్ ఘటన జరిగిన ప్రాంతంలో తిరుగుతుండగా అదుపులోకి తీసుకున్నారు. ఉమాశంకరరావు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సీఆర్‌పీసీ సెక్షన్ 326 (ఎఫ్) భారత్ న్యాయ సంహిత (బీఎన్ఎస్) చట్టం కింద కేసు నమోదుచేశారు.

హిందూ ధార్మిక కార్యక్రమాలతో ధర్మ పరిరక్షణ

విశాఖపట్నం, జూలై 1 (ఆంధ్రజ్యోతి): హిందూ ధార్మిక కార్యక్రమాల ఆచరణ ద్వారా ధర్మ పరిరక్షణ సాధ్యమని ఆంధ్రప్రదేశ్ సాధుపరిషత్ అధ్యక్షులు శ్రీనివాసానంద సరస్వతి అన్నారు. సోమవారం టీడీపీ విశాఖ దక్షిణ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్ కార్యాలయాన్ని స్వామి సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసానంద సరస్వతికి సీతంరాజు సుధాకర్ జ్ఞాపికఅందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉరికిటి నారాయణరావు, విల్లూరి భాస్కరరావు, ఇంకా సతీష్, శేఖర్ పాల్గొన్నారు.

సీతమ్మధార: ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజుని మర్యాదపూర్వకంగా స్వామి శ్రీనివాసనంద కలిసి మాట్లాడారు. విష్ణుకుమార్‌రాజు శాలువతో సన్మానించి వరహా లక్ష్మీనృసింహ స్వామి చిత్రపటాన్ని అందచేశారు. ఆలయాలు పరిరక్షించాని కోరారు.

అలరించిన ఘంటసాల పాటలు

డాబాగార్డెన్స్, జూలై 1: భువనేశ్వరి సినీ ఆర్ట్స్ ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో 'బొట్టా నోట..ఘంటసాల పాట..అహో ఆంధ్రభోజ' శీర్షికన నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించింది. గాయకుడు బొట్టా నాగేశ్వరరావుతో కలిసి పూర్ణిమ, గుణశ్రీ, రాధ ఘంటసాల గానం చేసిన పలు చిత్ర గీతాలను ఆలపించి ప్రేక్షకులను అలరించారు.

బాలల హక్కు కమిషన్ సభ్యుడు సమీక్ష

కంచరపాలెం, జూలై 1 : స్థానిక ఐటీఐ జంక్షన్ సమీపంలో అక్షయపాత్ర ఫౌండేషన్‌లో అధికారులతో బాలల హక్కుల కమిషన్ సభ్యుడు గొండు సీతారాం సోమవారం సమీక్ష నిర్వహించారు. గోపాలపట్టణం ఎంఈవోలు, సివిల్ సప్లై అధికారులు, ఐసీడీఎస్ సీడీపీవో, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



వృద్ధురాలికి పింఛన్ అందిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ, సీతంరాజు సుధాకర్ తదితరులు

పింఛన్‌దారుల్లో వెల్లివెరిసిన ఆనందం

కంచరపాలెం: ప్రజల గడపల వద్దకే పాలనను అందించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు.జీవీఎంసీ 48వార్డులో కార్పొరేటర్ గంకల కవిత ఆధ్వర్యంలో జరిగిన ఫింఛన్ల పంపిణీ కార్యక్రమానికి జనసేన నాయకురాలు పసుపులేటి ఉషాకిరణ్ కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా లబ్ధిదారులకు నూతనంగా పెంచిన ఫింఛన్లను గత ఏప్రిల్ నెల ఫింఛన్‌తో కలిసి అందజేశారు.ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతు..ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఒకటో తేదీనే ఫింఛన్లను పండగ వాతావరణంలో అందించడం జరుగుతుందన్నారు.ఎన్టీఆర్ భరోసా పేరుతో పేదల బ్రతుకుల్లో వెలుగులు తీసుకువచ్చిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు.కార్యక్రమంలో గంకల అప్పారావు,గొర్లె నాగమణి,ఇతర నాయకులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అక్కయ్యపాలెం: గ్రేటర్ 26, 27, 42, 43, 44, 45, 46 వార్డుల్లో పెన్షన్ల పంపిణీ సోమవారం వైభవంగా ప్రారంభమైంది. ఉదయం ఆరు గంటల నుంచే పెన్షన్‌దారులకు సచివాలయాల కార్యదర్శులు, కూటమి నాయకులతో కలిసి ఉత్తరం, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యేలు పి.విష్ణుకుమార్‌రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్ పెన్షన్లు పంపిణీ చేశారు. ఉదయం రెండు గంటల పాటు సర్వర్ మొరాయించడంతో పెన్షన్ల పంపిణీ నిలిచిపోయింది. 26వ వార్డు పరిధిలోని ఆయా ప్రాంతాల్లో సచివాలయం అడ్మిన్ శ్రీనివాస్ పెన్షన్లను పంపిణీ చేశారు. అలాగే టీడీపీ అధ్యక్షుడు ముకా కిశోర్‌కుమార్, బీజేపీ అధ్యక్షుడు కేవీ కుమార్ కూడా ఓ వైపు సచివాలయాల సెక్రటరీలతో కలిసి పెన్షన్లను పంపిణీ చేశారు. 27వ వార్డు పరిధిలోని దొండపర్తిలోఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, టీడీపీ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్, కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జితో కలిసి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, సీవో నిషాబేగం,, టీడీపీ, జనసేనన అధ్యక్షులు అల్లూరి సత్యనారాయణరెడ్డి, గుండు సురేష్, కూటమి నాయకులు కారాల మహేష్, రాకేష్ గౌడ్, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. 42వ వార్డు పరిధిలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, సచివాలయాల సెక్రటరీలతో కలిసి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అకిరెడ్డి జగదీష్, వార్డు అధ్యక్షుడు కన్నం వెంకటరమణారావు, జిల్లా మీడియా కో ఆర్డినేటర్ కె.గోపాల్‌రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు గురుగోవింద్ సింగ్, నాయకులు పాల్గొన్నారు. 43వ వార్డు పరిధిలో టీడీపీ అధ్యక్షుడు బొడ్డేటి మోహన్ శ్రీదేవి కార్యదర్శులతో కలిసి పెన్షన్లు పంపిణీ చేశారు. 44వ వార్డులో విశాఖ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొయిలాడ వెంకటేష్ ఆధ్వర్యంలో ముస్లిం తాటిచెట్లపాలెంలోని పెన్షన్‌దారుల ఇళ్ళకు ఉత్తరం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి పసుపులేటి ఉషాకిరణ్, జోనల్ కమిషనర్ ఆర్వీ కృష్ణ, ఏపీడీ పద్మావతి, వార్డు అధ్యక్షుడు కాళ్ళ గౌరీశంకర్‌నాయుడు, మహిళా అధ్యక్షురాలు మళ్ళ చిన్న లక్ష్మి, బీజేపీ నేత మళ్ళ లక్ష్మి, వార్డు అధ్యక్షుడు ఎస్.రఘునాథ్, గారపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు. 45వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో టీడీపీ అధ్యక్షుడు భరణికాన రాజు ఆధ్వర్యంలో పెన్షన్లను పంపిణీ చేశారు. తెలుగు మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ గొలగాని సౌజన్య పలు ప్రాంతాల్లో పెన్షన్లు పంపిణీ చేశారు. 46వ వార్డులో పలు చోట్ల బీజేపీ అధ్యక్షుడు గార ఈశ్వరరావు లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. టీడీపీ సీనియర్ నాయకుడు గొర్లె చందు పెన్షన్లను పంపిణీ చేశారు. టీడీపీ అధ్యక్షుడు పుక్కళ్ళ పైడికొండ, నాయకులు భవాని శంకర్, కొండ ప్రసాద్, వరలక్ష్మి, కె.వెంకటరణ, సీవో వరలక్ష్మి, గొర్లె పార్వతి, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. గ్రేటర్ 47వ వార్డు రాంజీ ఎస్టేట్‌లో సీఎం చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడడు తమ్మినేని మోహన్ క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుప్పిశెట్టి మహేష్, చెంగల శ్రీను, ఏడు కొండలు, పైడివాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జ్ఞానాపురం: ఎన్‌డీఏ కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ల పెంపుతో అవ్వతాతలు ఆనందం రెట్టింపయిందని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు.సోమవారం 14వార్డుల్లో ఫింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. 41 వార్డులో కూటమి నాయకులు ఐతి మధుబాబు, ఆంథోనీ, సంజీవరావు పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 32 వార్డు నేరెళ్లకోనేరువద్ద కార్పొరేటర్ జనసేన నాయకులు కందులనాగరాజు, 33వార్డులోని వెంకటేశ్వరమెట్ట వద్ద జనసేన ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ భీశెట్టి వసంతలక్ష్మి, టీడీపీ నాయకులు విల్లూరి చక్రవర్తి పింఛన్లు పంపిణీ చేశారు. నీలమ్మవేపచెట్టు వద్ద రంధీగోపీకృష్ణ గౌరీ వీధిలో. 34వార్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద వార్డు అధ్యక్షుడు వాసుపల్లి రాంకుమార్, దాసాన సత్యనారాయణ సమక్షంలో జరిగిన కార్యక్రమాల్లో పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈకార్యక్రమాల్లో జోన్-5 జడ్సీ ఆర్‌జీవీ కృష్ణ, జోన్-4 జడ్సీ ప్రసాదరావు, ఏపీడీలు పద్మావతి, చిరంజీవి పాల్గొన్నారు.

డాబాగార్డెన్స్: రాష్ట్ర ప్రజలకు మంచి రోజులొచ్చాయని బీసీ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోసూరి శ్రీనివాసరావు,ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాజీవ్‌గౌడ్ యాత అన్నారు. డాబాగార్డెన్స్ అంబేద్కర్ విగ్రహం వద్ద సంబరాలు నిర్వహించారు. చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్, వంశీకృష్ణ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.

కంచరపాలెం: తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత ఆధ్వర్యంలో స్థానిక గంగన్ననగర్, ధర్మానగర్, రెడ్డికంచరపాలెం తదితర ప్రాంతాల్లో ఫింఛన్లను పంపిణీ చేశారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

సీతంపేట: గ్రేటర్ 25వ వార్డు కూటమి నాయకలు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లొడగల కృష్ణ, వార్డు అధ్యక్షులు నమ్మి రవికుమార్, మాజీ కార్పొరేటర్ ఇసరపు వెంకట లక్ష్మి, ఎస్‌సి సెల్ అధ్యక్షులు గంట్యాడ ఆదినారాయణ, విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు ఇసరపు వాసు, లోట్ల పార్వతి, నక్క పద్మ తదితరులు పాల్గొన్నారు. నక్కవానిపాలెం, క్రాంతి నగర్, గాంధీనగర్, రేసపువానిపాలెంలో కూటమి నేతలు పింఛన్లు ఇళ్లకు వెళ్లిపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షురాలు బర్ల పద్మలత, బీజేపీ అధ్యక్షుడు నాని రెడ్డి, జనసేన అధ్యక్షురాలు అమరపు దుర్గ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. 23వ వార్డు చైతన్యనగర్, మద్దిలపాలెం సచివాలయం పరిధిలో వార్డు జనసేన పార్టీ అధ్యక్షుడు సీరపు శ్రీనివాసరెడ్డి, కూటమి నాయకులు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. 14వ వార్డులో కూటమి నాయకులు జుజువరపు హేమ, పి.శ్రీనివాస్ శ్యామల రావులు పింఛన్లు పంపిణీ చేశారు.

23వ వార్డులో కనకమ్మవారి వీధిలో పింఛన్లను క్లస్టర్ ఇన్‌చార్జి అప్పలరెడ్డి, మాలతి లక్ష్మి, వార్డు అధ్యక్షుడు పురుషోత్తం, జిల్లా కమిటీ కార్యదర్శి బోస రాంబాబు, టీడీపీ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో పింఛన్లు అందచేశారు.

మద్రిపాలెం:మద్రిపాలెం మహారాణివీధిలో మంచానికే పరిమితమైన వ్యక్తికి రూ.15వేలను విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు గండిబాబ్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, కార్తిక్ కుట్టా, బీజేపీ వార్డు అధ్యక్షుడు రాంబాబువార్డు ,జనసేన అధ్యక్షుడు వింజుమూరి భాస్కర్ ,ఉప్పాడ శేఖర్, కొలుసు సత్యారావు,మాధవరావు తదితరులు పాల్గొన్నారు. 53వార్డులో పొలమర శెట్టి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ పొలమరశెట్టి నరసకుమారి పింఛన్లు అందజేశారు.

డాబాగార్డెన్స్: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం సాధ్యపడుతుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. 31వ వార్డు డ్వాక్రాబజార్ వద్ద పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ అభ్యర్థి వానపల్లి గాయత్రిఫణికుమారి, సారిపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తికి పింఛన్ అందజేత

సీతంపేట: ముఖ్యమంత్రిగా చంద్రబాబు పింఛన్ సొమ్ము పెంచి ఆదుకున్నారని టీబీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శరగడ రాంబాబు తెలిపారు. 25వ వార్డులో 133 సచివాలయం రాజేంద్రనగర్‌లో నివాసం ఉంటున్న రాంబాబు ఆరోగ్య సమస్యతో టీబీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయనకు విశాఖ పార్లమెంట్ విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సహాయ సంస్థ అధ్యక్షులు ఇసరపు వాసు, సచివాలయం సిబ్బంది హైమావతి రూ.7 వేలు పింఛన్‌ను అందచేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి విభిన్న ప్రతిభావంతుల కమిటీ అధ్యక్షులు ఇసరపు వాసు క్షీరాభిషేకం నిర్వహించారు.

మహారాణిపేట: రామజోగిపేటలో శాసన సభ్యుడు వంశీకృష్ణ శ్రీనివాస్, టీడీపీ సౌత్ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉరుకూటి నారాయణ, జనసేన వార్డు అధ్యక్షుడు అంగటి శ్రావణకుమార్, పలువురు వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయంలో పంపిణీపై అసహనం

జగదాంబ కూడలి: గ్రేటర్ 30వ వార్డులోని తాడివీధి సచివాలయంలో పింఛన్ల పంపిణీ చేపట్టడంపై లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇళ్ల వద్దకు కాకుండా సచివాలయంలోనే సిబ్బంది పింఛన్లు పంపిణీ చేస్తున్నట్టు తెలుసుకున్న లబ్ధిదారులు అక్కడికి చేరుకున్నారు. ఇళ్ల వద్దకు తీసుకురాకుండా ఇలా కార్యాలయంలో పంపిణీ చేయడంపై లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తంచేశారు. పెరిగిన పింఛన్ల సొమ్ముతో వృద్ధులు, వికలాంగులు, వితంతువుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిస్తోందని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, జోనల్ అధికారులు పాల్గొన్నారు.

మురళీనగర్: 51వవార్డు సీతన్న గార్డెన్స్‌లో టీడీపీ వార్డు అధ్యక్షులు సనపల.కీర్తి, జనసేన, బీజేపీ నాయకులు పింఛన్లు అందించారు. 50వవార్డులో వార్డు టిడిపి అధ్యక్షులు సనపల.వరప్రసాద్ పింఛన్లు అందజేశారు.



పింఛన్ అందిస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ



55వ వార్డులో చం ద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న లబ్దిదారులు

చెస్ టోర్నీలో విశాఖ క్రీడాకారుల ప్రతిభ

విశాఖపట్నం (స్పోర్ట్సు), జూలై 1: టాటా స్టీల్ నాల్గవ ఆలిండియా ఎస్పెషల్లీ (దివ్యాంగుల) చెస్ చాంపియన్‌షిప్ టోర్నీలో నగరానికి చెందిన ఏసుబాబు, నిధి కేశవరావు ప్రతిభ చూపారు. టాటానగర్‌లో జరిగిన ఈ టోర్నీ వీల్ చైర్ కేటగిరిలో ఏసుబాబు ప్రథ స్థానం, ఓపెన్ కేటగిరిలో తృతీయ స్థానం సాధించాడు. డిసెబుల్ అండర్-19 విభాగంలో నిధి కేశవరావు తృతీయ స్థానంలో నిలిచింది. వీరిని ఆల్ వైజాగ్ చెస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రంగాల బాబూరావు, ఎస్.మణికంఠరావులు అభినందించారు.



విజేతలు

పిల్లలతో సహా మహిళ ఆత్మహత్యాయత్నం

» కాపాడిన పోలీసులు

మహారాణిపేట, జూలై 1: కుటుంబ సమస్యలతో పిల్లలతో సహా బీచ్‌వద్ద ఆత్మహత్యకు ప్రయత్నించిన వివాహితను పోలీసులు కాపాడారు. వివరాలివి... ఆదివారం రాత్రి సుమారు 12 గంటల ప్రాంతంలో ఆర్‌కే బీచ్ సమీపంలో నోవాటెల్ ఎదురుగా ఓ మహిళ తన ఇద్దరు పిల్లలతో కలసి వెళ్తుండగా, పి. గౌరీశ్వరరావు అనేవ్యక్తి గమనించి పోలీసు కంట్రోల్ రూమ్‌కి సమాచారమందించారు. వెంటనే అప్రమత్తమైన నైట్‌రౌండ్స్‌లో ఉన్న మహారాణిపేట పోలీసులు అక్కడికి చేరుకొని ఆ మహిళను ఇద్దరు పిల్లలను గుర్తించి రక్షించారు. ఆమెనుంచి వివరాలు సేకరించగా కంచరపాలెంకు చెందినట్టు వివరించారు. తన భర్త రోజూ మద్యం సేవించి తనను, తన తల్లి తండ్రులను కొడుతున్నాడని, పోలీసులకు పిర్యాదు చేసినా తన ప్రవర్తన మార్చుకోవటం లేదని వాపోయింది. దీంతో జీవితం మీద విరక్తితో పిల్లలతో సహా ఆత్మహత్య చేసుకోవాలని భావించినట్టు తెలిపింది. పోలీసులు ఆమె సోదరుడికి పిలిపించి, ఆమెను పిల్లలను అతనికి అప్పగించారు. సకాలంలో స్పందించిన పోలీసు సిబ్బందిని పోలీసులను కమిషనర్ అభినందించారు.

దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ

మహారాణిపేట, జూలై 1: జిల్లాలో వివిధ కళాశాలలో ఐటీఐ, డిగ్రీ, పీజీ చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో ఇన్‌చార్జి కలెక్టర్ కే మయూరి అశోక్ ల్యాప్ టాప్‌లను పంపిణీ చేశారు.

కొత్త చట్టాలపై ప్రజలకు అవగాహన

సీతంపేట, జూలై 1: నాలుగో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాల్లో స్టేషన్ సీఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వం జారీచేసిన కొత్త చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ద్వారకా పోలీసు స్టేషన్ ట్రాఫిక్ ఎస్ఐ భాస్కరరావు ద్వారకానగర్‌లో గల బీవీకే కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. కొత్త చట్టాలు అమలు తీరును విద్యార్థులకు వివరించారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఆర్జేడీ

కంచరపాలెం, జూలై 1 : జీవీఎంసీ కప్పరాడ ప్రాథమిక పాఠశాల,ఉన్నత పాఠశాలను విద్యాశాఖ ఆర్జేడీ విజయభాస్కర్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖీ నిర్వహించారు. ప్రశ్నలు అడిగి వారి నైపుణ్యాలను తెలుసుకున్నారు.అనంతరం పాఠశాల్లో మధ్యాహ్న భోజనాలను పరిశీలించారు.

కేజీహెచ్‌లో ఘనంగా డాక్టర్స్ డే

మహారాణిపేట, జూలై 1: కేజీహెచ్‌లో డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద్ ఆధ్వర్యంలో వైద్యులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

రెడ్‌క్రాస్‌లో...

రెడ్‌క్రాస్ సొసైటీలో డాక్టర్స్ డే పురస్కరించుకుని పలువురు వైద్యులను ఘనంగా సత్కరించారు. సో మ వారం జడ్పీ సమీపంలోని రెడ్ క్రాస్ భవన్‌లో ఈ వేడుకలను ని ర్వహించారు. ఈ సందరంగా వైద్యరంగంలో విశేష సేవలందించిన బిదాన్ చంద్ర రాయ్ నివాళులర్పించారు. అనంతరం వైద్యులను సన్మానించారు. కమిటీ సభ్యులు ఎం. లక్ష్మి, జి అ శ్విన్, ఎం. ప్రవల్లిక పాల్గొన్నారు. సురక్షితమైన పోషణ ద్వారా శిశువుల చ ర్మం ఆరోగ్యంగా ఉంటుందని డాక్టర్ శిల్పా వోరా అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా జడ్పీ సమావేశమందిరంలో వర్షాకాలంలో శిశుల ఆరోగ్యం - చర్మ సంరక్షణ అనే అంశంపై అవగాహన కల్పించారు. పలువురు వైద్యులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కేజీహెచ్‌లో డాక్టర్‌డే వేడుకల్లో వైద్యులు

జగన్నాథ రథోత్సవాలపై ప్రచారం



ప్రచార రథంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

పూర్ణామార్కెట్, జూలై 3: జగన్నాథ స్వామి రథోత్సవాలను పురస్కరించుకున్ని టౌన్ కొత్త రోడ్డు స్వామి వారి ఆలయం వద్ద ప్రచార రథాన్ని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ నెల 6 నుంచి జగన్నాథుని రథోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈనేపథ్యంలో ఈ ప్రచారథం ద్వారా జిల్లా వ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తామన్నారు. పలు ఆలయాల వద్ద భక్తులకు జ గన్నాథ స్వామి ఆలయంలో నిర్వహించే రథోత్సవ విశేషాలు, దశావతారాలకు సంబం ధించిన విశేషాలను భక్తులకు తెలియజేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాజ గోపాలరెడ్డి, జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పింఛన్ల పండగ

... 5వ పేజీ తరువాయి

అధికార యంత్రాంగం అందుకు అనుగుణంగా ఏర్పాట్లుచేసింది. పింఛన్ల పంపిణీ బాధ్యతను గ్రామ/వార్డు సచివాలయాల కార్యదర్శులకు అప్పగించిన ప్రభుత్వం..అందుకోసం కేటాయించిన నిధులను శనివారమే అందజేసింది. సోమవారం ఉదయం ఆరు గంటలకు పింఛన్ల పంపిణీ ప్రారంభించాలని ఆదేశించింది. అయితే జిల్లాలో అనేకచోట్ల సచివాలయ కార్యదర్శులు ఉదయం 5.30 గంటలకే పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. ప్రభుత్వం సూచనతో మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి పార్టీల నేతలు, స్థానిక ప్రజా ప్రతినిధులు కార్యదర్శులకు తోడుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారిని పలకరించి పింఛన్ సొమ్ము, కరపత్రం అందజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబునాయుడు పింఛన్ మొత్తాన్ని రూ.మూడు వేల నుంచి రూ.నాలుగు వేలకు పెంచడంతోపాటు ఏప్రిల్ నుంచి జూన్ వరకు మూడు నెలలకు రూ.1,000 వంతున కలిపి మొత్తం రూ.ఏడు వేలు మంజూరుచేశారని వివరించారు. దీంతో పింఛన్‌దారులు సంతోషం వ్యక్తంచేస్తూ చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ముస్లింతాటిచెట్లపాలెంలో చింతల మంగమ్మ తీసుకున్న పింఛన్ సొమ్మును లెక్కిస్తూ గతం కంటే నాలుగు వేలు ఎక్కువ ఇచ్చారని ఆనందం వ్యక్తంచేసింది.

జిల్లా పర్యటనలో ఉన్న రాష్ట్ర రవాణా, యువజన సర్వీసులు, క్రీడల శాఖా మంత్రి రాంప్రసాదరెడ్డి అప్పుఘర్ వద్ద పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తన నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఇళ్లకు వెళ్లి పింఛన్లుపంపిణీ చేశారు. విశాఖ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ పలు ప్రాంతాల్లో పింఛన్ అందజేశారు. భీమిలిలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, దక్షిణ, ఉత్తర, పశ్చిమ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు సీహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్‌రాజు, గణబాబు, పెందుర్తి ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌లు ఉదయం నుంచి పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ మయూర్ అశోక్ మహారాణిపేటలో దండుబజార్‌లో ఒకరి ఇంటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేశారు. విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ అధ్యక్షుడు గండి బాబ్జీ, విశాఖ దక్షిణ టీడీపీ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్, కూటమి నేతలు పలు వార్డుల్లో పింఛన్ల పంపిణీలో భాగస్వామ్యులయ్యారు.

మాటలు చెప్పను... చేతల్లో చూపిస్తాను

... 5వ పేజీ తరువాయి

పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తానన్నారు. ఏజెన్సీతోపాటు ఒడిశా నుంచి గంజాయి నగరానికి దిగుమతి అవుతోందన్నారు. దిగుమతి చేస్తున్న మార్గాలను గుర్తించి గంజాయి దిగుమతిని పూర్తిగా అడ్డుకుంటామన్నారు. అదే సమయంలో మిగిలిన సమస్యలపై కూడా దృష్టి పెడతానని, తనకు కొంత సమయం ఇస్తే పురోగతి ఏమిటనేది చేసి చూపిస్తానన్నారు. పోలీస్ శాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది రెండు అంశాలపై అప్రమత్తంగా ఉండాలని స్పష్టంచేశారు. పోలీసులంతా ప్రజా సేవ చేస్తున్నామని తెలుసుకుని, స్టేషన్‌కు వచ్చేవారిని కూర్చోబెట్టి గౌరవించాలని సూచించారు. వారు చెప్పింది శ్రద్ధగా విని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఎవరైనా అవినీతి, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తాను ఉన్నంతవరకూ నిజాయితీగా పనిచేయాల్సిందేనని, లంచగొండితనం, నిర్లక్ష్యాన్ని సహించేది లేదన్నారు. అదే సమయంలో పోలీస్ శాఖలో పనిచేస్తున్న సిబ్బంది రాత్రిపగలు కష్టపడుతున్నారు కాబట్టి వారి సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తానన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, దీనికోసం ప్రజల సహకారం కూడా అవసరమన్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో నివసించే ప్రజలతోపాటు పనిచేసే ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది ఎవరైనా సరే తమ సమస్యలను తనకు నేరుగా చెప్పుకోవడానికి ప్రత్యేకంగా 7995095799 నంబర్‌ను అందుబాటులోకి తెస్తున్నట్టు సీపీ ప్రకటించారు. పోలీసులు సరిగా పనిచేయకపోయినా, ఎక్కడైనా అవినీతి అక్రమాలు జరుగుతున్నా, డ్రగ్స్ వినియోగం, విక్రయాలు జరుగుతున్నా లేదంటే కుటుంబ సమస్యలు, ఇతర శాంతిభద్రతలు, మహిళల భద్రతకు సంబంధించిన సమస్యలు ఉంటే ఆ నంబర్‌కు ఫోన్‌కాల్, మెసేజ్ ద్వారా గానీ వాట్సాప్‌లో ఆడియో, వీడియో రికార్డింగ్ ద్వారా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. నిరంతరం తాను అందుబాటులో ఉంటానని, ఏకారణం చేతనైనా ఫోన్ ఎత్తకపోతే తర్వాత తిరిగి ఫోన్ చేస్తానన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతానని భరోసా ఇచ్చారు. సీపీగా బాధ్యతలు స్వీకరించేందుకు బాగ్చీ తన తండ్రితోపాటు భార్యతో కలిసి కార్యాలయానికి వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత తండ్రి నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. జాయింట్ సీపీ ఫకీరప్పతోపాటు నగర పోలీస్ కమిషనరేట్‌లోని అధికారులు సీపీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నగరంలోని ఏసీపీ అంతకంటే పైస్థాయి అధికారులతో సీపీ సమావేశమై నగరంలోని పరిస్థితులు, ముఖ్యమైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

కొత్తగా ఆరోగ్యశ్రీ కార్డులు

... 5వ పేజీ తరువాయి

రాజశేఖర్‌రెడ్డి ఫొటోలు ఉండేవి. కార్డులు స్థానంలో నూతనంగా కార్డులు తీసుకురా నున్నారు.

20 వేల కార్డులు వెనక్కి

గత ప్రభుత్వం ఎన్నికలకు కొన్నాళ్లు ముందే ఆరోగ్యశ్రీ కార్డులను మార్చింది. జిల్లాలోని లబ్ధిదారుల సంఖ్యకు అనుగుణంగా 4.84 లక్షల నూతన కార్డులను ముద్రించి పంపించింది. వీటిని గ్రామ/వార్డు సచివాలయాలు ద్వారా లబ్ధిదారులకు అందించారు. 20 వేల కార్డులు మాత్రం ఎన్నికల కోడ్ రావడానికి ముందు వరకు పంపిణీ చేయకుండా ఆరోగ్యశ్రీ కార్యాలయంలో మిగిలిపోయాయి. ఆ కార్డులను పంపిణీ చేయొద్దంటూ ప్రస్తుత ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో వెనక్కి పంపించేశారు. ఇప్పటికే పంపిణీ చేసిన కార్డుల స్థానంలో కొత్త కార్డులను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అయితే, ఈలోగా ఇప్పటికే ఉన్న ఆరోగ్యశ్రీ కార్డుల ద్వారానే వైద్య సేవలు పొందే అవకాశాన్ని కల్పించింది.

పోక్సో కేసు నిందితులపై రౌడీషీట్

... 5వ పేజీ తరువాయి

రౌడీషీట్స్‌ను సమీక్షించాలని ఆదేశించారు. నగరంలో గంజాయి నియంత్రణకు వంద రోజులు ప్రణాళికలో భాగంగా గంజాయి రవాణా అవుతున్న మార్గాల్లో డైనమిక్ చెక్‌పోస్టులను ఏర్పాటుచేయాలన్నారు. ఆయా మార్గాల్లో నిఘా పెంచాలని ఆదేశించారు. నార్కోటిక్ డ్రగ్స్‌ను గుర్తించేందుకు వీలుగా స్నిఫర్ డాగ్స్ స్క్వాడ్లను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. నగరంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యల్లో భాగంగా ప్రజలను భాగస్వామ్యులను చేసేలా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ పెంచాలని ఆదేశించారు. దర్యాప్తులో ఉన్న పెండింగ్ కేసులను తక్షణం పూర్తిచేయాలని, క్రైమ్ రేట్‌ను అదుపులో ఉంచాలని ఆదేశించారు. నగరంలో చోరీల నియంత్రణకు కృషిచేయడంతోపాటు ఊరెళ్లేవారంతా ఎల్‌హెచ్‌ఎంఎస్ వినియోగించుకునేలా అవగాహన పెంచాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ సీపీ ఫకీరప్ప, డీసీపీలు ఎం.సత్తిబాబు, లక్ష్మీనారాయణ, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు ఇంటర్నల్ కమిటీలు

... 5వ పేజీ తరువాయి

ఉన్న కార్యాలయాల్లో ఇంటర్నల్ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కమిటీలో ఒక మహిళా ఉద్యోగిని నియమించాలన్నారు. మహిళా ఉద్యోగులు పనిచేసే చోట వారి మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడినా, లైంగిక చర్యలకు పాల్పడినా అటువంటి అధికారులు, యజమానులు శిక్షార్హులవుతారన్నారు. మహిళా ఉద్యోగుల ఫిర్యాదులను స్వీకరించేందుకు జిల్లా స్థాయి ఫిర్యాదుల కమిటీ ఉందని, దానికి చైర్‌పర్సన్‌గా తాను, కార్యదర్శిగా జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారిణి డాక్టర్ జయదేవి ఉన్నట్టు వెల్లడించారు. ప్రతినెలా కార్యాలయాలు నివేదిక సమర్పించాలన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



గరుడ వాహనంపై ఆశీనులైన వేంకటేశ్వరస్వామి

కొనసాగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు

కూర్మన్నపాలెం, జూలై 1: జీవీఎంసీ 88వ వార్డు పరిధి వైజాగ్ ప్రొఫైల్స్ గ్రీన్ సిటీలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు శ్రీవారిని వేణుగోపాలస్వామిగా సుందరంగా అలంకరించి ప్రత్యేకపూజలు చేశారు. సాయంత్రం గరుడ వాహనంపై శ్రీవారిని అధిష్ఠింపజేసి కోలాటాలు, మహిళల అన్నమాచార్యుని గీతాల నడుమ పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం శ్రీవారి వార్షిక కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, వైజాగ్ ప్రొఫైల్స్ ఎండీ బండి సురేశ్‌కుమార్, డైరెక్టర్ వీవీ కృష్ణారావుతో పాటు పద్మజ, రాజ్యలక్ష్మి, సుబ్రహ్మణ్యం, సునీల్, వెలగ వెంకటరావు, గణేశ్, నానాజీ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ

పెందుర్తి-రూరల్, జూలై 1: సత్యసాయి భజన మండలి సుజాతనగర్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పాపయ్యరాజుపాలెం, పురుషోత్తపురం, గొల్లవిల్లివానిపాలెం, గిరిప్రసాద్‌నగర్‌లోని ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, తదితరమైనవి పంపిణీ చేశారు. దాతలు హేమగీత, ప్రత్యూష, దుర్గాప్రసాద్‌ల సహకారంతో సుమారు 350 విద్యార్థులకు ఈ సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో సువర్ణ, భజన మండలి సభ్యులు గోపి, తాతారావు, సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉక్కు రిలే దీక్షలు

కూర్మన్నపాలెం, జూలై 1: స్టీల్‌ప్లాంటు ప్రభుత్వ రంగంలోనే నడిచేలా కూటమి ప్రభుత్వం యత్నించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ కోరారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి 1,236వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరిస్తే వేలాది మంది ఉద్యోగులు, పరోక్షంగా ఆధారపడిన లక్షలాది కుటుంబాలతో పాటు భూములిచ్చిన నిర్వాసితు జీవితాలు అంధకారంగా మారుతాయన్నారు. కార్మికులకు జీతాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లు పీఎం మోదీతో మాట్లాడి ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగేలా చూడాలని నాయకుడు శ్రీనివాసరావు కోరారు. పలువురు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు: డీఈవో చంద్రకళ

గోపాలపట్నం, జూలై 1: అంకితభావంతో పనిచేస్తే అందరికీ గుర్తింపు లభిస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.చంద్రకళ అన్నారు. 92వ వార్డు పరిధిలోని హెచ్‌సీ వెంకటాపురం జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం కామేశ్వరరావు పదవీ విరమణ కార్యక్రమాన్ని పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీఈవో మాట్లాడుతూ భావిభారత పౌరులను తీర్చిదిద్దే బాధ్యతాయుతమైన స్థానం ఉపాధ్యాయులదేనన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కామేశ్వరరావు అందించిన సేవలను చంద్రకళ కొనియాడారు. అనంతరం హెచ్‌ఎంను డీఈవోతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

సినిమా గైడ్

- **కల్కి :** మెలోడి, జగదాంబ, రమాదేవి, శారద, సంగం, శరత్, శ్రీరామ, శ్రీకన్య, గోకుల్, కిన్నెర, కామేశ్వరి, శ్రీవెంకటేశ్వర, వెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-1,2 (104 ఏరియా), ఊర్వశి (కంచరపాలెం), సుకన్య (గోపాలపట్నం), మోహిని, శ్రీకన్య (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), గణేష్, సప్తగిరి (తగరపువలస)
- **మహరాజ :** రమాదేవి, తాతా (తగరపువలస), లక్ష్మీకాంత్ కాంప్లెక్స్ (గాజువాక)
- **ప్రభుత్వ జూనియర్ కళాశాల :** లక్ష్మీకాంత్ కాంప్లెక్స్ (గాజువాక)
- **హరోం హర :** రాములమ్మ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 35, టమాటా 44, వంకాయలు (తెలుపు) 32, వంకాయలు (నలుపు) 32, బెండకాయలు 22, పచ్చిమిర్చి 92, కాకరకాయలు 48, బీరకాయలు 38, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 40, క్యాబేజీ 32, క్యారెట్ 38, దొండకాయలు 22, బంగాళదుంపలు 32, అరటికాయ (పెద్దది) 6, అల్లం (పాతది) 145, మునక్కాడలు (కిలో) 95, బరబాటి 60, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 75, గోరుచిక్కుడు 38, దోసకాయలు 16, వెల్లుల్లి (పెద్దవి) 200, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 126, పొటల్స్ 32, కీరదోస 32, క్యాప్సికమ్ 74, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 40, చిలగడదుంపలు 42, కంద 60, దేముడు చిక్కుడు 84, కొండఉసిరి 75, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్ద కట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 34, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, క్యర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 33, జామకాయలు (కిలో) 48.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	550
విజయనగరం	554
శ్రీకాకుళం	554

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	117
ఫారం ధర	--	137
విత్ స్కిన్	--	244
స్కిన్‌లెస్	--	254

మరికొన్ని సిటీ వార్తలు పేజీ Iలో..



నడుపూరులో దివ్యాంగురాలికి పెన్షన్ అందజేస్తున్న పల్లా శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు



శ్రీహరిపురంలో వృద్ధురాలికి శాలువా కప్పి పింఛన్ నగదును అందజేస్తున్న పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు



పెందుర్తిలో వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు. చిత్రంలో పీలా శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు

లబ్ధిదారుల్లో వెల్లివిరిసిన ఆనందం

గాజువాక, జూలై 1: పింఛన్‌దారుల్లో ఎనలేని ఆనందం వెల్లివిరిసింది. సోమవారం తెల్లవారుజామునే సచివాలయ సిబ్బంది వచ్చి పెరిగిన పెన్షన్‌తో పాటు మూడు నెలల ఎరియర్స్ మొత్తాన్ని కలిపి అందజేయడంతో లబ్ధిదారుల మోములు సంతోషంతో వికసించాయి. దీంతో పింఛన్ల పంపిణీ కార్యక్రమం అన్ని ప్రాంతాల్లో పండగలా సాగింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత తొలిసారిగా పింఛన్లు అందించే కార్యక్రమాన్ని అన్ని ప్రాంతాల్లో విజయవంతంగా నిర్వహించారు. ప్రతి లబ్ధిదారుని ఇంటికి సచివాలయ సిబ్బంది, కూటమి పార్టీల నాయకులు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్‌ను అందజేశారు. కొంతమంది లబ్ధిదారులకు రూ.ఏడు వేలు, మరికొందరికి రూ.ఆరు వేలు, ఇంకొంతమందికి రూ.15 వేలు చొప్పున పెన్షన్‌ను అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని, ఆయన చల్లగా ఉండాలంటూ పలువురు లబ్ధిదారులు పేర్కొన్నారు. పెరిగిన పింఛన్ల సొమ్ము అందుకోవడంతో ప్రతి లబ్ధిదారుని ఇంట్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.

అందరూ ఆనందంగా ఉండాలన్నదే చంద్రబాబు లక్ష్యం: పల్లా శ్రీనివాసరావు

రాష్ట్రంలో ప్రజలందరూ ఆనందంగా ఉండాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని, ఇందుకోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే, పల్లా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం గాజువాకలో పలుచోట్ల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. అర్హులందరికీ పింఛన్లను అందజేస్తామని, అందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్టీఆర్ పింఛన్ భరోసాతో ప్రతి కుటుంబం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ సన్యాసినాయుడు, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, జనసేన ఇన్‌చార్జి కోన తాతారావు, పలువురు అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. కాగా 66వ వార్డులో జరిగిన పింఛన్ల పంపిణీలో మాజీ కార్పొరేటర్ ఎండీ రఫీ, ముర్తజా, తదితరులు పాల్గొన్నారు.

పలు వార్డులలో..

కూర్మన్నపాలెం: గ్రేటర్ 86వ వార్డు పరిధి వుడా నగర్, రాజీవ్‌నగర్‌లలో టీడీపీ వార్డు ఇన్‌చార్జి నల్లూరు సూర్యనారాయణ పలువురికి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా వృద్ధులకు పెంచిన పింఛన్‌ను ఒకేసారి అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కూటమి నాయకులు కాద శ్రీను, మాడిశ కనకరాజు, వేగుంట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అలాగే యాదవజగ్గరాజుపేటలో టీడీపీ జిల్లా నాయకుడు గొలగాని సన్యాసిరావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించాక పింఛన్ల పంపిణీని చేపట్టారు. 88వ వార్డు దువ్వాడలో కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. 70వ వార్డు పరిధి ఆటోనగర్, చట్టివానిపాలెం, టీఎన్ కాలనీల్లో చేపట్టిన పింఛన్ల పంపిణీలో కూటమి నాయకులు దేనంకొండ కృష్ణంరాజు, చట్టి గోపి, కేవీఎస్ శంకరరావు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా 71వ వార్డు శ్రీనగర్‌లో టీడీపీ చేనేత రాష్ట్ర విభాగం నాయకుడు పప్పు రాజారావు, వార్డు ఇన్‌చార్జి పప్పు శంకరరావు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అఫీషియల్ కాలనీలో ఎన్టీఆర్ చిత్రపటానికి కూటమి నాయకులు కరణం కనకారావు, ఎ.లక్ష్మణరావులు పాలాభిషేకం చేశారు.

అగనంపూడిలో..

అగనంపూడి: ఎన్నికల ముందు ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబునాయుడు నిలబెట్టుకున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. 85వ వార్డు పరిధి పెదమడక కమ్యూనిటీ హాల్ వద్ద పలువురు లబ్ధిదారులకు ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవ్వ, తాతలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ సొమ్మును పెంచి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కూటమి నాయకులు కర్రి దశేంద్ర, మోటూరి వెంకటరమణ, జి.అప్పారావు, కె.తిలక్, తదితరులు పాల్గొన్నారు. అలాగే పాత అగనంపూడిలో కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. నాయకులు కరణం పైడిరాజు, జగదీశ్, కనకభవానీ, సత్యారావు, ఎం.వెంకటరావు, ఎస్.సింహాచలం, తదితరులు పాల్గొన్నారు. ఇ-మర్రిపాలెంలో మాజీ కార్పొరేటర్ దుల్ల లక్ష్మీరామునాయుడు పెన్షన్ల పంపిణీలో పాల్గొన్నారు.

పెదగంట్యాడ మండలంలో..

పెదగంట్యాడ: మండలంలోని అన్ని ప్రాంతాల్లోనూ పింఛన్ల పంపిణీ పండగలా సాగింది. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు మూడు నెలల ఎరియర్స్‌తో కలిపి పెంచిన పింఛన్ సొమ్మును లబ్ధిదారులకు సచివాలయాల సిబ్బంది, ప్రజాప్రతినిధులు అందజేశారు. బర్మాకాలనీలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందించారు. మాట తప్పని ముఖ్యమంత్రి ఈ పింఛన్ సొమ్మును మీకు అందజేయమన్నారంటూ లబ్ధిదారులకు నగదు అందజేయడంతో పాటు చంద్రబాబు పంపిన లేఖలను వారికి అందజేశారు. నడుపూరులో జీవీఎంసీ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు, నెల్లిముక్కులో కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి పింఛన్లు పంపిణీ చేశారు. పాల్గొని ఆయా కార్యక్రమాల్లో నాయకులు కోన తాతారావు, కరణంరెడ్డి నర్సింగరావు, పులి వెంకటరమణారెడ్డి, పి.సోమునాయుడు తిప్పల రమణారెడ్డి, బాసెట్టి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

68, 69 వార్డులలో..

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 69 వార్డు తుంగ్లాం కాలనీలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లతో పాటు నాయకులు అక్కిరెడ్డి శ్రీను, జి.గోపి, కె.ప్రకాశ్, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు. రెడ్డి తుంగ్లాం కాలనీలో కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి పెన్షన్లు పంపిణీ చేశారు. అలాగే 68వ వార్డు పరిధి అక్కిరెడ్డిపాలెంలో తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, టీడీపీ నాయకుడు శీరం రాజేశ్, తదితరులు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశాక పెన్షన్ల పంపిణీ చేపట్టారు. హరిజన జగ్గయ్యపాలెంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు అలమండ రాజు, తదితరులు లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.

89, 92 వార్డులలో..

గోపాలపట్నం: గ్రేటర్ 89, 92 వార్డుల పరిధిలోని కొత్తపాలెం, వెంకటాపురం గ్రామాల్లో పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం విడతలవారీగా పింఛన్ పెంచి లబ్ధిదారులను మోసం చేసిందన్నారు. చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారం ఇచ్చిన హామీ మేరకు పెన్షన్‌ను పెంచడంతో పాటు మూడు నెలల ఎరియర్స్ కలిపి అందజేశారన్నారు. అన్ని హామీలను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, వార్డు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. తొలిసారిగా అధిక మొత్తంలో పింఛన్లు అందుకోడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వృద్ధురాలికి శాలువా కప్పి పింఛన్ అందజేసిన ఎమ్మెల్యే గణబాబు

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సందడిగా సాగింది. పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఉదయం ఏడు గంటలకే శ్రీహరిపురంలోని ఓ వృద్ధురాలి ఇంటికి చేరుకుని ఆమెను ఆప్యాయంగా పలకరించి శాలువా కప్పి ప్రభుత్వం తరఫున గౌరవంగా పెన్షన్ అందిస్తున్నామంటూ నగదు అందజేశారు. ఒకపక్క వర్షం కురుస్తున్నా పట్టించుకోకుండా ఆయన పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ అందించారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ఏడు వార్డుల్లో సచివాలయల ఉద్యోగులు, కూటమి నాయకులు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. జిల్లా క్రిస్టియన్ సంఘం అధ్యక్షుడు ఉరుకూటి డేవిడ్ పలువురి పెన్షన్‌దారులకు శాలువా కప్పి నగదు అందజేశారు. కాగా సాంకేతిక సమస్యల కారణంగా పలుచోట్ల పింఛన్ల పంపిణీలో జాప్యం చోటుచేసుకుంది.

వాడవాడలా పండగలా సాగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు పి.గణబాబు, పంచకర్ల రమేశ్‌బాబు, ఇతర ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది



పురుషోత్తపురం లబ్ధిదారునికి పెన్షన్ అందజేస్తున్న టీడీపీ విశాఖ పార్లమెంటు అధ్యక్షుడు గండి బాబ్జీ



కొత్తపాలెంలో వృద్ధురాలిని పింఛన్ నగదును అందజేస్తున్న సచివాలయ సిబ్బంది, తదితరులు



86వ వార్డు రాజీవ్‌నగర్‌లో పింఛన్ అందజేస్తున్న టీడీపీ నేత నల్లూరు సూర్యనారాయణ, తదితరులు



హరిజన జగ్గయ్యపాలెంలో వృద్ధురాలికి పెన్షన్ అందజేస్తున్న కూటమి నాయకులు



పాత అగనంపూడిలో మహిళకు పింఛన్ అందజేస్తున్న కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్

40, 62, 63 వార్డులలో..

సింధియా: జీవీఎంసీ 40,62,63 వార్డుల్లోని వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు అధిక మొత్తంలో పింఛన్లు అందుకోవడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబుతో పాటు కార్పొరేటర్ గల్లా చిన్నా, కూటమి నాయకులు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. గల్లా చిన్న మాట్లాడుతూ జనరంజకమైన పాలన అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆర్.రాజు, అంగ ప్రశాంతి, మెడికల్ కృష్ణ, పుక్కల కృష్ణ, పి.రాజు, ఇమిడిశెట్టి రాజా, బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తి పరిసర ప్రాంతాల్లో..

పెందుర్తి: పెందుర్తిలో ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు సుడిగాలి పర్యటన చేసి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛన్‌తో పాటు మూడు నెలల ఎరియర్స్ మొత్తాన్ని కలిపి లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. కాగా మండలంలోని 4,253 మంది పింఛన్‌దారులకు గాను సోమవారం 3,800 మందికి పెన్షన్లు పంపిణీ చేశారు. సరిపల్లిలో సర్పంచ్ గొర్లె రామకృష్ణ జగన్నాథం, ఎంపీటీసీ గొల్లవిల్లి రమణ ఆధ్వర్యంలో జరిగిన పింఛన్ల పంపిణీలో పంచకర్ల పాల్గొని లబ్ధిదారులకు నగదు అందజేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, నాయకులు నీలంశెట్టి శివ, సేనాపతి రామకృష్ణ, ప్రశాంతి, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు. రాంపురంలో మాజీ జెడ్పీటీసీ రెడ్డి నారాయణరావు ఆధ్వర్యంలో, పినగాడిలో టీడీపీ నాయకుడు బయిలపూడి హరగోపాల్ ఆధ్వర్యంలో టీడీపీ విశాఖ పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు గండి బాబ్జీ పింఛన్లు పంపిణీ చేశారు. అలాగే పెందుర్తిలో టీడీపీ వార్డు అధ్యక్షుడు వేగి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో, 97వ వార్డు పరిధి చినముషిడివాడలో టీడీపీ నాయకుడు సేనాపతి శంకరరావు ఆధ్వర్యంలో, 94వ వార్డు బీసీ కాలనీలో మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ పింఛన్ల పంపిణీ చేపట్టారు. కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు అప్పలరాజు, పినిశెట్టి జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు.

90వ వార్డులో..

ఎన్.ఎ.డి.జంక్షన్: జీవీఎంసీ 90వ వార్డు లక్ష్మీనగర్ ఎఫ్-బ్లాక్‌లో పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే గణబాబు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బొమ్మిడి రమణ, కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

94వ వార్డులో..

వేపగుంట: గ్రేటర్ 94వ వార్డు పరిధి నాయుడుతోట అప్పలనర్సయ్యకాలనీ సచివాలయ పరిధిలోని లబ్ధిదారులకు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు పెన్షన్లు అందజేశారు. అలాగే వేపగుంట కూడలిలో నిర్వహించిన పింఛన్ల పంపిణీలో టీడీపీ విశాఖ పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు గండి బాబ్జీ, కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు పింఛన్లు పంపిణీ చేశారు. సేనాతివానిపాలెంలో టీడీపీ నాయకుడు బొబ్బర నరసింహనాయుడు ఆధ్వర్యంలో, 98వ వార్డు లక్ష్మీనరసింహనగర్‌లో టీడీపీ నాయకుడు మామిడి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీని చేపట్టారు.



దువ్వాడలో వృద్ధురాలికి పెన్షన్ అందిస్తున్న కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు, తదితరులు

రక్తికట్టించిన లవకుశ నాటిక

విశాఖపట్నం, జూలై 1: పిఠాపురం కాలనీ కళాభారతి ఆడిటోరియంలో సురభి నాటకోత్సవాల్లో భాగంగా సోమవారం లవకుశ నాటిక ప్రదర్శించారు. చాకలి తాగుబోతు మాటలకు రాముడు సీతను అడవులకు పంపించడం, గర్భవతిగా ఉన్న సీతను మరిది లక్ష్మణుడు అడవుల్లో దింపి వచ్చే సన్నివేశాలు ఆకట్టుకున్నాయి. వాల్మీకి వద్ద ఉన్న సీత అడవిలో లవకుశలకు జన్మనివ్వగా వారు లలిత కళలతో పాటు యుద్ధ కళల్లో ప్రావీణ్యం పొందే ప్రదర్శనలు కనువిందు చేశాయి. శ్రీరాముడు అశ్వమేధ యాగం చేయగా ఆ అశ్వాన్ని లవకుశలు బంధించి రామరాజ్యంలోని యోధులతో పోరాడి సమర్థులుగా నిలుస్తారు. చివరకు రాముడే వచ్చి లవకుశలతో యుద్ధానికి దిగడం, అప్పుడు సీతమ్మ వచ్చి వారు రాముని కుమారులని చెప్పే సన్నివేశాలు రక్తికట్టించాయి. రాముడుగా నాగబాబు, సీతదేవిగా హరిణి, లవకుశలుగా భవ్యాన్స్ టెన్నిపండు అద్భుత నటనలతో మెప్పించారు. ఈ కార్యక్రమంలో రంగసాయి నాటిక నిర్వాహకుడు బాదంగీర్ సాయి, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, కళాభారతి కార్యదర్శి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



నాటికలో గీతాలాపన చేస్తున్న లవకుశలు

గణబాబును కలిసిన పీవీ సింధు తండ్రి రమణ

గోపాలపట్నం, జూలై 1: అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు, సౌత్ సెంట్రల్ రైల్వే స్పోర్ట్స్ మాజీ అధికారి పీవీ రమణ (ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు తండ్రి) సోమవారం పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వాలీబాల్ క్రీడాకారునిగా, రాజకీయవేత్తగా ఉన్నత స్థానంలో ఉన్న గణబాబు క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచారని రమణ పేర్కొన్నారు. వాలీబాల్ అసోసియేషన్‌కు గణబాబు చేసిన సేవలను ఆయన కొనియాడారు.



ఎమ్మెల్యే గణబాబుతో రమణ

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 4 ఫిర్యాదులు

వేపగుంట, జూలై 1: జీవీఎంసీ వేపగుంట జోనల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సోమవారం నాలుగు ఫిర్యాదులు అందాయి. వీటిలో 89వ వార్డు గోపాలపట్నం ఆదర్శనగర్‌లో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, 92వ వార్డు బంటా కాలనీలో వీధి దీపాలు వెలిగేలా చూడాలని, 93వ వార్డులో తమ సంస్థలో ప్రహరీ గోడ నిర్మాణానికి అనుమతించాలని, తదితర ఫిర్యాదులు అందాయి. ఆయా అర్జీలను సంబంధిత శాఖాధిపతులకు పంపించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని అధికారి కె.హేమావతి పేర్కొన్నారు.

పింఛన్ల పంపిణీ శత శాతం పూర్తి కావాలి

విశాఖపట్నం, జూలై 1: నగరంలో పింఛన్ల పంపిణీని శత శాతం పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన తూర్పు నియోజకవర్గంలోని 16వ వార్డు రజకవీధిలో పింఛన్ల పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రజక వీధిలో ఎదురుపాకల సత్యవతి, పి.చిన్నమ్మలకు పింఛన్ సొమ్ము అందజేశారు. కార్యక్రమంలో జోన్-3 జెడ్సీ విజయలక్ష్మి, టీడీపీ నాయకులు ముగడ వాసు, నారు గోపి, మొల్లి శోభ, పల్లా ఉమారాణి, జి.అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.



మహిళతో మాట్లాడుతున్న కమిషనర్ సాయికాంత్‌వర్మ

కేంద్ర ఉక్కుశాఖ సహాయమంత్రిని కలిసిన సీఎండీ



ఉక్కుటౌన్‌షిప్, జూలై 1: కేంద్ర ఉక్కుశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మను స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్‌భట్ సోమవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్టీల్‌ప్లాంటులో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితిని కేంద్ర మంత్రికి సీఎండీ వివరించి కర్మాగారం అభివృద్ధికి సహకరించాలని కోరారు.

ఘనంగా వైద్యుల దినోత్సవం



అగనంపూడి ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భారతిని సత్కరించిన ప్రజా సంఘాల నాయకులు

అగనంపూడి, జూలై 1: అగనంపూడి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఏరియా ఆస్పత్రిలో గల వైద్యులను కలిసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భారతిని ఘనంగా సత్కరించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ దేవుడు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని కొనియాడారు. ప్రతిఒక్కరూ వైద్యులను గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కొర్మాయి జగదీశ్, సత్యనారాయణ, సత్యారావు, రమేశ్, అచ్యుత్, గంతకోరు అప్పారావు, కె.శ్రీనివాసరావు, చందు, తదితరులు పాల్గొన్నారు.

గోపాలపట్నం సీహెచ్‌సీలో..

గోపాలపట్నం: నిస్వార్థ సేవలతో ప్రజలకు పునర్జన్మను ఇచ్చేది వైద్యులేనని గోపాలపట్నం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత అన్నారు. సోమవారం ఆస్పత్రి వైద్య బృందం డాక్టర్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుజాత కేక్ కట్ చేసి వైద్యులందరికీ అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సీహెచ్‌సీకి విచ్చేసే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ఆదర్శంగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నివేదిత, పూర్ణిమ, షబ్నమ్, నీర్ కుమార్, పృథ్వీ పావని తదితరులు పాల్గొన్నారు.

హిందూ ధార్మిక కార్యక్రమాలతో ధర్మ పరిరక్షణ

విశాఖపట్నం, జూలై 1 (ఆంధ్రజ్యోతి): హిందూ ధార్మిక కార్యక్రమాల ఆచరణ ద్వారా ధర్మ పరిరక్షణ సాధ్యమని ఆంధ్రప్రదేశ్ సాధుపరిషత్ అధ్యక్షులు శ్రీనివాసానంద సరస్వతి అన్నారు. సోమవారం టీడీపీ విశాఖ దక్షిణ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్ కార్యాలయాన్ని స్వామి సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసానంద సరస్వతికి సీతంరాజు సుధాకర్ జ్ఞాపికఅందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉరికిటి నారాయణరావు, విల్లూరి భాస్కరరావు, ఇంకా సతీష్, శేఖర్ పాల్గొన్నారు.

సీతమ్మధార: ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజుని మర్యాదపూర్వకంగా స్వామి శ్రీనివాసనంద కలిసి మాట్లాడారు. విష్ణుకుమార్‌రాజు శాలువతో సన్మానించి వరహా లక్ష్మీనృసింహ స్వామి చిత్రపటాన్ని అందచేశారు. ఆలయాలు పరిరక్షించాలని కోరారు.

అలరించిన ఘంటసాల పాటలు

డాబాగార్డెన్స్, జూలై 1: భువనేశ్వరి సినీ ఆర్ట్స్ ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో 'బొట్టా నోట..ఘంటసాల పాట...అహో ఆంధ్రభోజ' శీర్షికన నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించింది. గాయకుడు బొట్టా నాగేశ్వరరావుతో కలిసి పూర్ణిమ, గుణశ్రీ, రాధ ఘంటసాల గానం చేసిన పలు చిత్ర గీతాలను ఆలపించి ప్రేక్షకులను అలరించారు.

బాలల హక్కు కమిషన్ సభ్యుడు సమీక్ష

కంచరపాలెం, జూలై 1 : స్థానిక ఐటీఐ జంక్షన్ సమీపంలో అక్షయపాత్ర ఫౌండేషన్‌లో అధికారులతో బాలల హక్కుల కమిషన్ సభ్యుడు గొండు సీతారాం సోమవారం సమీక్ష నిర్వహించారు. గోపాలపట్టణం ఎంఈవోలు, సివిల్ సప్లై అధికారులు, ఐసీడీఎస్ సీడీపీవో, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



వృద్ధురాలికి పింఛన్ అందిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ, సీతంరాజు సుధాకర్ తదితరులు

పింఛన్‌దారుల్లో వెల్లివెరిసిన ఆనందం

కంచరపాలెం: ప్రజల గడపల వద్దకే పాలనను అందించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు.జీవీఎంసీ 48వార్డులో కార్పొరేటర్ గంకల కవిత ఆధ్వర్యంలో జరిగిన ఫించన్ల పంపిణీ కార్యక్రమానికి జనసేన నాయకురాలు పసుపులేటి ఉషాకిరణ్ కలిసి హాజరయ్యారు. ఈసందర్భంగా లబ్ధిదారులకు నూతనంగా పెంచిన ఫించన్లను గత ఏప్రిల్ నెల ఫించన్‌తో కలిసి అందజేశారు.ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతు..ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఒకటో తేదీనే ఫింఛన్లను పండగ వాతావరణంలో అందించడం జరుగుతుందన్నారు.ఎన్టీఆర్ భరోసా పేరుతో పేదల బ్రతుకుల్లో వెలుగులు తీసుకువచ్చిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు.కార్యక్రమంలో గంకల అప్పారావు,గొర్లె నాగమణి,ఇతర నాయకులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అక్కయ్యయపాలెం: గ్రేటర్ 26, 27, 42, 43, 44, 45, 46 వార్డుల్లో పెన్షన్ల పంపిణీ సోమవారం వైభవంగా ప్రారంభమైంది. ఉదయం ఆరు గంటల నుంచే పెన్షన్‌దారులకు సచివాలయాల కార్యదర్శులు, కూటమి నాయకులతో కలిసి ఉత్తరం, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యేలు పి.విష్ణుకుమార్‌రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్ పెన్షన్లను పంపిణీ చేశారు. ఉదయం రెండు గంటల పాటు సర్వర్ మొరాయించడంతో పెన్షన్ల పంపిణీ నిలిచిపోయింది. 26వ వార్డు పరిధిలోని ఆయా ప్రాంతాల్లో సచివాలయం అడ్మిన్ శ్రీనివాస్ పెన్షన్లను పంపిణీ చేశారు. అలాగే టీడీపీ అధ్యక్షుడు ముకా కిశోర్‌కుమార్, బీజేపీ అధ్యక్షుడు కేవీ కుమార్ కూడా ఓ వైపు సచివాలయాల సెక్రటరీలతో కలిసి పెన్షన్లను పంపిణీ చేశారు. 27వ వార్డు పరిధిలోని దొండపర్తిలోఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, టీడీపీ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్, కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జితో కలిసి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, సీవో నిషాబేగం,, టీడీపీ, జనసేనన అధ్యక్షులు అల్లూరి సత్యనారాయణరెడ్డి, గుండు సురేష్, కూటమి నాయకులు కారాల మహేష్, రాకేష్ గౌడ్, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. 42వ వార్డు పరిధిలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, సచివాలయాల సెక్రటరీలతో కలిసి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అకిరెడ్డి జగదీష్, వార్డు అధ్యక్షుడు కన్నం వెంకటరమణారావు, జిల్లా మీడియా కో ఆర్డినేటర్ కె.గోపాల్‌రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు గురుగోవింద్ సింగ్, నాయకులు పాల్గొన్నారు. 43వ వార్డు పరిధిలో టీడీపీ అధ్యక్షుడు బొడ్డేటి మోహన్ శ్రీదేవి కార్యదర్శులతో కలిసి పెన్షన్లు పంపిణీ చేశారు. 44వ వార్డులో విశాఖ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొయిలాడ వెంకటేష్ ఆధ్వర్యంలో ముస్లిం తాటిచెట్లపాలెంలోని పెన్షన్‌దారుల ఇళ్లకు ఉత్తరం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి పసుపులేటి ఉషాకిరణ్, జోనల్ కమిషనర్ ఆర్జీవీ కృష్ణ, ఏపీడీ పద్మావతి, వార్డు అధ్యక్షుడు కాళ్ల గౌరీశంకర్‌నాయుడు, మహిళా అధ్యక్షురాలు మళ్ళ చిన్న లక్ష్మి, బీజేపీ నేత మళ్ళ లక్ష్మి, వార్డు అధ్యక్షుడు ఎస్.రఘునాథ్, గారపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు. 45వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో టీడీపీ అధ్యక్షుడు భరణికాన రాజు ఆధ్వర్యంలో పెన్షన్లను పంపిణీ చేశారు. తెలుగు మహిళా ఆర్గనైజింగ్ సెక్రటరీ గొలగాని సౌజన్య పలు ప్రాంతాల్లో పెన్షన్లు పంపిణీ చేశారు. 46వ వార్డులో పలు చోట్ల బీజేపీ అధ్యక్షుడు గార ఈశ్వరరావు లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. టీడీపీ సీనియర్ నాయకుడు గొర్లె చందు పెన్షన్లను పంపిణీ చేశారు. టీడీపీ అధ్యక్షుడు పుక్కళ్ళ పైడికొండ, నాయకులు భవాని శంకర్, కొండ ప్రసాద్, వరలక్ష్మి, కె.వెంకటరణ, సీవో వరలక్ష్మి, గొర్లె పార్వతి, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. గ్రేటర్ 47వ వా ర్డు రాంజీ ఎస్టేట్‌లో సీఎం చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు తమ్మినేని మోహన్ క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుప్పిశెట్టి మహేష్, చెంగల శ్రీను, ఏడు కొండలు, పైడివాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జ్ఞానాపురం: ఎన్‌డీఏ కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్ల పెంపుతో అవ్వతాతలు ఆనందం రెట్టింపయిందని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు.సోమవారం 14వార్డుల్లో ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. 41 వార్డులో కూటమి నాయకులు ఐతి మధుబాబు, ఆంథోనీ, సంజీవరావు పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 32 వార్డు నేరెళ్లకోనేరువద్ద కార్పొరేటర్ జనసేన నాయకులు కందులనాగరాజు, 33వార్డులోని వెంకటేశ్వరమెట్ట వద్ద జనసేన ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ బీశెట్టి వసంతలక్ష్మి, టీడీపీ నాయకులు విల్లూరి చక్రవర్తి పింఛన్లు పంపిణీ చేశారు. నీలమ్మవేపచెట్టు వద్ద రంధీగోపీకృష్ణ గౌరీ వీధిలో.. 34వార్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద వార్డు అధ్యక్షుడు వాసుపల్లి రాంకుమార్, దాసాన సత్యనారాయణ సమక్షంలో జరిగిన కార్యక్రమాల్లో పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈకార్యక్రమాల్లో జోన్-5 జడ్సీ ఆర్‌జీవీ కృష్ణ, జోన్-4 జడ్సీ ప్రసాదరావు, ఏపీడీలు పద్మావతి, చిరంజీవి పాల్గొన్నారు.

డాబాగార్డెన్స్: రాష్ట్ర ప్రజలకు మంచి రోజులొచ్చాయని బీసీ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోసూరి శ్రీనివాసరావు,ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు రాజీవ్‌గౌడ్ యాత అన్నారు. డాబాగార్డెన్స్ అంబేద్కర్ విగ్రహం వద్ద సంబరాలు నిర్వహించారు. చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్, వంశీకృష్ణ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.

కంచరపాలెం: తెలుగు మహిళా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత ఆధ్వర్యంలో స్థానిక గంగన్ననగర్, ధర్మానగర్, రెడ్డికంచరపాలెం తదితర ప్రాంతాల్లో ఫించన్లను పంపిణీ చేశారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

సీతంపేట: గ్రేటర్ 25వ వార్డు కూటమి నాయకలు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి లొడగల కృష్ణ, వార్డు అధ్యక్షులు నమ్మి రవికుమార్, మాజీ కార్పొరేటర్ ఇసరపు వెంకట లక్ష్మి, ఎస్‌సి సెల్ అధ్యక్షులు గంట్యాడ ఆదినారాయణ, విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు ఇసరపు వాసు, లొట్ల పార్వతి, నక్క పద్మ తదితరులు పాల్గొన్నారు. నక్కవానిపాలెం, క్రాంతి నగర్, గాంధీనగర్, రేసపువానిపాలెంలో కూటమి నేతలు పింఛన్లు ఇళ్లకు వెళ్లిపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షురాలు బర్ల పద్మలత, బీజేపీ అధ్యక్షుడు నాని రెడ్డి, జనసేన అధ్యక్షురాలు అమరపు దుర్గ, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. 23వ వార్డు చైతన్యనగర్, మద్దిలపాలెం సచివాలయం పరిధిలో వార్డు జనసేన పార్టీ అధ్యక్షుడు సీరపు శ్రీనివాసరెడ్డి, కూటమి నాయకులు పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. 14వ వార్డులో కూటమి నాయకులు జుజువరపు హేమ, పి.శ్రీనివాస్ శ్యామల రావులు పింఛన్లు పంపిణీ చేశారు.

23వ వార్డులో కనకమ్మవారి వీధిలో పింఛన్లను క్లస్టర్ ఇన్‌చార్జి అప్పలరెడ్డి, మాలతి లక్ష్మి, వార్డు అధ్యక్షుడు పురుషోత్తం, జిల్లా కమిటీ కార్యదర్శి బోన రాంబాబు, టీడీపీ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో పింఛన్లు అందచేశారు.

మద్రిపాలెం:మద్రిపాలెం మహారాణివీధిలో మంచానికే పరిమితమైన వ్యక్తికి రూ.15వేలను విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు గండిబాబ్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, కార్తిక్ కుట్టా, బీజేపీ వార్డు అధ్యక్షుడు రాంబాబువార్డు ,జనసేన అధ్యక్షుడు వింజమూరి భాస్కర్ ,ఉప్పాడ శేఖర్, కొలుసు సత్యారావు,మాదవరావు తదితరులు పాల్గొన్నారు. 53వార్డులో పొలమర శెట్టి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ పొలమరశెట్టి నరసకుమారి పింఛన్లు అందజేశారు.

డాబాగార్డెన్స్: కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం సాధ్యపడుతుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. 31వ వార్డు డ్వాక్రాబజార్ వద్ద పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ అభ్యర్థి వానపల్లి గాయత్రిఫణికుమారి, సారిపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తికి పింఛన్ అందజేత

సీతంపేట: ముఖ్యమంత్రిగా చంద్రబాబు పింఛన్ సొమ్ము పెంచి ఆదుకున్నారని టీబీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శరగడ రాంబాబు తెలిపారు. 25వ వార్డులో 133 సచివాలయం రాజేంద్రనగర్‌లో నివాసం ఉంటున్న రాంబాబు ఆరోగ్య సమస్యతో టీబీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆయనకు విశాఖ పార్లమెంట్ విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సహాయ సంస్థ అధ్యక్షులు ఇసరపు వాసు, సచివాలయం సిబ్బంది హైమావతి రూ.7 వేలు పింఛన్‌ను అందచేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చి త్రపటానికి విభిన్న ప్రతిభావంతుల కమిటీ అధ్యక్షులు ఇసరపు వాసు క్షీరాభిషేకం నిర్వహించారు.

మహారాణిపేట: రామజోగిపేటలో శాసన సభ్యుడు వంశీకృష్ణ శ్రీనివాస్, టీడీపీ సౌత్ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉరుకూటి నారాయణ, జనసేన వార్డు అధ్యక్షుడు అంగటి శ్రావణకుమార్, పలువురు వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయంలో పంపిణీపై అసహనం

జగదాంబ కూడలి: గ్రేటర్ 30వ వార్డులోని తాడివీధి సచివాలయంలో పింఛన్ల పంపిణీ చేపట్టడంపై లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇళ్ల వద్దకు కాకుండా సచివాలయంలోనే సిబ్బంది పింఛన్లు పంపిణీ చేస్తున్నట్టు తెలుసుకున్న లబ్ధిదారులు అక్కడికి చేరుకున్నారు. ఇళ్ల వద్దకు తీసుకురాకుండా ఇలా కార్యాలయంలో పంపిణీ చేయడంపై లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తంచేశారు. పెరిగిన పింఛన్ల సొమ్ముతో వృద్ధులు, వికలాంగులు, వితంతువుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిస్తోందని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, జోనల్ అధికారులు పాల్గొన్నారు.

మురళీనగర్: 51వవార్డు సీతన్న గార్డెన్స్‌లో టీడీపీ వార్డు అధ్యక్షులు సనపల.కీర్తి, జనసేన, బీజేపీ నాయకులు పింఛన్లు అందించారు. 50వవార్డులో వార్డు టిడిపి అధ్యక్షులు సనపల.వరప్రసాద్ పింఛన్లు అందజేశారు.



పింఛన్ అందిస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ



55వ వార్డులో చం ద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న లబ్ధిదారులు

చెస్ టోర్నీలో విశాఖ క్రీడాకారుల ప్రతిభ

విశాఖపట్నం (స్పోర్ట్స్), జూలై 1: టాటా స్టీల్ నాల్గవ ఆలిండియా ఎస్పెషలీ (దివ్యాంగుల) చెస్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో నగరానికి చెందిన ఏసుబాబు, నిధి కేశవరావు ప్రతిభ చూపారు. టాటానగర్‌లో జరిగిన ఈ టోర్నీ వీల్ చైర్ కేటగిరిలో ఏసుబాబు ప్రథ స్థానం, ఓపెన్ కేటగిరిలో తృతీయ స్థానం సాధించాడు. డిసెబుల్ అండర్-19 విభాగంలో నిధి కేశవరావు తృతీయ స్థానంలో నిలిచింది. వీరిని ఆల్ వైజాగ్ చెస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ రంగాల బాబూరావు, ఎస్.మణికంఠరావులు అభినందించారు.



విజేతలు

పిల్లలతో సహా మహిళ ఆత్మహత్యాయత్నం

» కాపాడిన పోలీసులు

మహారాణిపేట, జూలై 1: కుటుంబ సమస్యలతో పిల్లలతో సహా బీచ్‌వద్ద ఆత్మహత్యకు ప్రయత్నించిన వివాహితను పోలీసులు కాపాడారు. వివరాలివి... ఆదివారం రాత్రి సుమారు 12 గంటల ప్రాంతంలో ఆర్‌కే బీచ్ సమీపంలో నోవాటెల్ ఎదురుగా ఓ మహిళ తన ఇద్దరు పిల్లలతో కలసి వెళ్తుండగా, పి. గౌరీశ్వరరావు అనేవ్యక్తి గమనించి పోలీసు కంట్రోల్ రూమ్‌కి సమాచారమందించారు. వెంటనే అప్రమత్తమైన నైట్‌రౌండ్స్‌లో ఉన్న మహారాణిపేట పోలీసులు అక్కడికి చేరుకొని ఆ మహిళను ఇద్దరు పిల్లలను గుర్తించి రక్షించారు. ఆమెనుంచి వివరాలు సేకరించగా కంచరపాలెంకు చెందినట్టు వివరించారు. తన భర్త రోజూ మద్యం సేవించి తనను, తన తల్లి తండ్రులను కొడుతున్నాడని, పోలీసులకు ఫిర్యాదు చేసినా తన ప్రవర్తన మార్చుకోవటం లేదని వాపోయింది. దీంతో జీవితం మీద విరక్తితో పిల్లలతో సహ ఆత్మహత్య చేసుకోవాలని భావించినట్టు తెలిపింది. పోలీసులు ఆమె సోదరుడికి పిలిపించి, ఆమెను పిల్లలను అతనికి అప్పగించారు. సకాలంలో స్పందించిన పోలీసు సిబ్బందిని పోలీసులను కమిషనర్ అభినందించారు.

దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ

మహారాణిపేట, జూలై 1: జిల్లాలో వివిధ కళాశాలలో ఐటీఐ, డిగ్రీ, పీజీ చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో ఇన్‌చార్జి కలెక్టర్ కే మయూరి అశోక్ ల్యాప్ టాప్‌లను పంపిణీ చేశారు.

కొత్త చట్టాలపై ప్రజలకు అవగాహన

సీతంపేట, జూలై 1: నాలుగో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాల్లో స్టేషన్ సీఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వం జారీచేసిన కొత్త చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ద్వారకా పోలీసు స్టేషన్ ట్రాఫిక్ ఎస్ఐ భాస్కరరావు ద్వారకానగర్‌లో గల బీవీకే కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. కొత్త చట్టాలు అమలు తీరును విద్యార్థులకు వివరించారు.

పాఠశాలను తనిఖీ చేసిన ఆర్జేడీ

కంచరపాలెం, జూలై 1 : జీవీఎంసీ కప్పరాడ ప్రాథమిక పాఠశాల,ఉన్నత పాఠశాలను విద్యాశాఖ ఆర్జేడీ విజయభాస్కర్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖీ నిర్వహించారు. ప్రశ్నలు అడిగి వారి నైపుణ్యాలను తెలుసుకున్నారు.అనంతరం పాఠశాల్లో మధ్యాహ్న భోజనాలను పరిశీలించారు.

కేజీహెచ్‌లో ఘనంగా డాక్టర్స్ డే

మహారాణిపేట, జూలై 1: కేజీహెచ్‌లో డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద్ ఆధ్వర్యంలో వైద్యులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

రెడ్‌క్రాస్‌లో...

రెడ్‌క్రాస్ సొసైటీలో డాక్టర్స్ డే పురస్కరించుకుని పలువురు వైద్యులను ఘనంగా సత్కరించారు. సో మ వారం జడ్పీ సమీపంలోని రెడ్ క్రాస్ భవన్‌లో ఈ వేడుకలను ని ర్వహించారు. ఈ సందర్భంగా వైద్యరంగంలో విశేష సేవలందించిన బిదాన్ చంద్ర రాయ్ నివాళులర్పించారు. అనంతరం వైద్యులను సన్మానించారు. కమిటీ సభ్యులు ఎం. లక్ష్మి, జి అ శ్విన్, ఎం. ప్రవళ్లిక పాల్గొన్నారు. సురక్షితమైన పోషణ ద్వారా శిశువుల చ ర్మం ఆరోగ్యంగా ఉంటుందని డాక్టర్ శిల్పా వోరా అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా జడ్పీ సమావేశమందిరంలో వర్షాకాలంలో శిశుల ఆరోగ్యం - చర్మ సంరక్షణ అనే అంశంపై అవగాహన కల్పించారు. పలువురు వైద్యులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కేజీహెచ్‌లో డాక్టర్‌డే వేడుకల్లో వైద్యులు

జగన్నాథ రథోత్సవాలపై ప్రచారం



ప్రచార రథంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

పూర్ణామార్కెట్, జూలై 3: జగన్నాథ స్వామి రథోత్సవాలను పురస్కరించుకున్ని టౌన్ కొత్త రోడ్డు స్వామి వారి ఆలయం వద్ద ప్రచార రథాన్ని దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ నెల 6 నుంచి జగన్నాథుని రథోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈనేపథ్యంలో ఈ ప్రచారథం ద్వారా జిల్లా వ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తామన్నారు. పలు ఆలయాల వద్ద భక్తులకు జగన్నాథ స్వామి ఆలయంలో నిర్వహించే రథోత్సవ విశేషాలు, దశావతారాలకు సంబం ధించిన విశేషాలను భక్తులకు తెలియజేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రాజగోపాలరెడ్డి, జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పింఛన్ల పండగ

... 5వ పేజీ తరువాయి

అధికార యంత్రాంగం అందుకు అనుగుణంగా ఏర్పాట్లుచేసింది. పింఛన్ల పంపిణీ బాధ్యతను గ్రామ/వార్డు సచివాలయాల కార్యదర్శులకు అప్పగించిన ప్రభుత్వం..అందుకోసం కేటాయించిన నిధులను శనివారమే అందజేసింది. సోమవారం ఉదయం ఆరు గంటలకు పింఛన్ల పంపిణీ ప్రారంభించాలని ఆదేశించింది. అయితే జిల్లాలో అనేకచోట్ల సచివాలయ కార్యదర్శులు ఉదయం 5.30 గంటలకే పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. ప్రభుత్వం సూచనతో మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి పార్టీల నేతలు, స్థానిక ప్రజా ప్రతినిధులు కార్యదర్శులకు తోడుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారిని పలకరించి పింఛన్ సొమ్ము, కరపత్రం అందజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబునాయుడు పింఛన్ మొత్తాన్ని రూ.మూడు వేల నుంచి రూ.నాలుగు వేలకు పెంచడంతోపాటు ఏప్రిల్ నుంచి జూన్ వరకు మూడు నెలలకు రూ.1,000 వంతున కలిపి మొత్తం రూ.ఏడు వేలు మంజూరుచేశారని వివరించారు. దీంతో పింఛన్‌దారులు సంతోషం వ్యక్తంచేస్తూ చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ముస్లింతాటిచెట్లపాలెంలో చింతల మంగమ్మ తీసుకున్న పింఛన్ సొమ్మును లెక్కిస్తూ గతం కంటే నాలుగు వేలు ఎక్కువ ఇచ్చారని ఆనందం వ్యక్తంచేసింది.

జిల్లా పర్యటనలో ఉన్న రాష్ట్ర రవాణా, యువజన సర్వీసులు, క్రీడల శాఖా మంత్రి రాంప్రసాదరెడ్డి అప్పుఘర్ వద్ద పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తన నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఇళ్లకు వెళ్లి పింఛన్లుపంపిణీ చేశారు. విశాఖ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ పలు ప్రాంతాల్లో పింఛన్ అందజేశారు. భీమిలిలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, దక్షిణ, ఉత్తర, పశ్చిమ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్‌రాజు, గణబాబు, పెందుర్తి ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌లు ఉదయం నుంచి పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ మయూర్ అశోక్ మహారాణిపేటలో దండుబజార్‌లో ఒకరి ఇంటికి వెళ్లి పింఛన్ పంపిణీ చేశారు. విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ అధ్యక్షుడు గండి బాబ్జీ, విశాఖ దక్షిణ టీడీపీ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్, కూటమి నేతలు పలు వార్డుల్లో పింఛన్ల పంపిణీలో భాగస్వామ్యులయ్యారు.

మాటలు చెప్పను... చేతల్లో చూపిస్తాను

... 5వ పేజీ తరువాయి

పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇస్తానన్నారు. ఏజెన్సీతోపాటు ఒడిశా నుంచి గంజాయి నగరానికి దిగుమతి అవుతోందన్నారు. దిగుమతి చేస్తున్న మార్గాలను గుర్తించి గంజాయి దిగుమతిని పూర్తిగా అడ్డుకుంటామన్నారు. అదే సమయంలో మిగిలిన సమస్యలపై కూడా దృష్టి పెడతానని, తనకు కొంత సమయం ఇస్తే పురోగతి ఏమిటనేది చేసి చూపిస్తానన్నారు. పోలీస్ శాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది రెండు అంశాలపై అప్రమత్తంగా ఉండాలని స్పష్టంచేశారు. పోలీసులంతా ప్రజా సేవ చేస్తున్నామని తెలుసుకుని, స్టేషన్‌కు వచ్చేవారిని కూర్చోబెట్టి గౌరవించాలని సూచించారు. వారు చెప్పింది శ్రద్ధగా విని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఎవరైనా అవినీతి, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తాను ఉన్నంతవరకూ నిజాయితీగా పనిచేయాల్సిందేనని, లంచగొండితనం, నిర్లక్ష్యాన్ని సహించేది లేదన్నారు. అదే సమయంలో పోలీస్ శాఖలో పనిచేస్తున్న సిబ్బంది రాత్రిపగలు కష్టపడుతున్నారు కాబట్టి వారి సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తానన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, దీనికోసం ప్రజల సహకారం కూడా అవసరమన్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో నివసించే ప్రజలతోపాటు పనిచేసే ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది ఎవరైనా సరే తమ సమస్యలను తనకు నేరుగా చెప్పుకోవడానికి ప్రత్యేకంగా 7995095799 నంబర్‌ను అందుబాటులోకి తెస్తున్నట్టు సీపీ ప్రకటించారు. పోలీసులు సరిగా పనిచేయకపోయినా, ఎక్కడైనా అవినీతి అక్రమాలు జరుగుతున్నా, డ్రగ్స్ వినియోగం, విక్రయాలు జరుగుతున్నా లేదంటే కుటుంబ సమస్యలు, ఇతర శాంతిభద్రతలు, మహిళల భద్రతకు సంబంధించిన సమస్యలు ఉంటే ఆ నంబర్‌కు ఫోన్‌కాల్, మెసేజ్ ద్వారా గానీ వాట్సాప్‌లో ఆడియో, వీడియో రికార్డింగ్ ద్వారా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. నిరంతరం తాను అందుబాటులో ఉంటానని, ఏకారణం చేతనైనా ఫోన్ ఎత్తకపోతే తర్వాత తిరిగి ఫోన్ చేస్తానన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతానని భరోసా ఇచ్చారు. సీపీగా బాధ్యతలు స్వీకరించేందుకు బాగ్చీ తన తండ్రితోపాటు భార్యతో కలిసి కార్యాలయానికి వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత తండ్రి నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. జాయింట్ సీపీ ఫకీరప్పతోపాటు నగర పోలీస్ కమిషనరేట్‌లోని అధికారులు సీపీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నగరంలోని ఏసీపీ అంతకంటే పైస్థాయి అధికారులతో సీపీ సమావేశమై నగరంలోని పరిస్థితులు, ముఖ్యమైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

కొత్తగా ఆరోగ్యశ్రీ కార్డులు

... 5వ పేజీ తరువాయి

రాజశేఖర్‌రెడ్డి ఫొటోలు ఉండేవి. కార్డులు స్థానంలో నూతనంగా కార్డులు తీసుకురా నున్నారు.

20 వేల కార్డులు వెనక్కి

గత ప్రభుత్వం ఎన్నికలకు కొన్నాళ్లు ముందే ఆరోగ్యశ్రీ కార్డులను మార్చింది. జిల్లాలోని లబ్ధిదారుల సంఖ్యకు అనుగుణంగా 4.84 లక్షల నూతన కార్డులను ముద్రించి పంపించింది. వీటిని గ్రామ/వార్డు సచివాలయాలు ద్వారా లబ్ధిదారులకు అందించారు. 20 వేల కార్డులు మాత్రం ఎన్నికల కోడ్ రావడానికి ముందు వరకు పంపిణీ చేయకుండా ఆరోగ్యశ్రీ కార్యాలయంలో మిగిలిపోయాయి. ఆ కార్డులను పంపిణీ చేయొద్దంటూ ప్రస్తుత ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో వెనక్కి పంపించేశారు. ఇప్పటికే పంపిణీ చేసిన కార్డుల స్థానంలో కొత్త కార్డులను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అయితే, ఈలోగా ఇప్పటికే ఉన్న ఆరోగ్యశ్రీ కార్డుల ద్వారానే వైద్య సేవలు పొందే అవకాశాన్ని కల్పించింది.

పోక్సో కేసు నిందితులపై రౌడీషీట్

... 5వ పేజీ తరువాయి

రౌడీషీట్లను సమీక్షించాలని ఆదేశించారు. నగరంలో గంజాయి నియంత్రణకు వంద రోజుల ప్రణాళికలో భాగంగా గంజాయి రవాణా అవుతున్న మార్గాల్లో డైనమిక్ చెక్‌పోస్టులను ఏర్పాటుచేయాలన్నారు. ఆయా మార్గాల్లో నిఘా పెంచాలని ఆదేశించారు. నార్కొటిక్ డ్రగ్స్‌ను గుర్తించేందుకు వీలుగా స్నిఫర్ డాగ్స్ స్క్వాడ్లను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. నగరంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యల్లో భాగంగా ప్రజలను భాగస్వామ్యులను చేసేలా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ పెంచాలని ఆదేశించారు. దర్యాప్తులో ఉన్న పెండింగ్ కేసులను తక్షణం పూర్తిచేయాలని, క్రైమ్ రేట్‌ను అదుపులో ఉంచాలని ఆదేశించారు. నగరంలో చోరీల నియంత్రణకు కృషిచేయడంతోపాటు ఊర్లెళ్లేవారంతా ఎల్‌హెచ్ఎంఎస్ వినియోగించుకునేలా అవగాహన పెంచాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ సీపీ ఫకీరప్ప, డీసీపీలు ఎం.సత్తిబాబు, లక్ష్మీనారాయణ, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు ఇంటర్నల్ కమిటీలు

... 5వ పేజీ తరువాయి

ఉన్న కార్యాలయాల్లో ఇంటర్నల్ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కమిటీలో ఒక మహిళా ఉద్యోగిని నియమించాలన్నారు. మహిళా ఉద్యోగులు పనిచేసే చోట వారి మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడినా, లైంగిక చర్యలకు పాల్పడినా అటువంటి అధికారులు, యజమానులు శిక్షార్హులవుతారన్నారు. మహిళా ఉద్యోగుల ఫిర్యాదులను స్వీకరించేందుకు జిల్లా స్థాయి ఫిర్యాదుల కమిటీ ఉందని, దానికి చైర్‌పర్సన్‌గా తాను, కార్యదర్శిగా జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారిణి డాక్టర్ జయదేవి ఉన్నట్టు వెల్లడించారు. ప్రతినెలా కార్యాలయాలు నివేదిక సమర్పించాలన్నారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

టీటీడీ ఆర్జిత సేవల టికెట్లు జారీ

సాగర్‌నగర్, జూలై 1 : రుషికొండలోని శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నుంచి ఆర్జిత సేవ టికెట్ల జారీ ప్రారంభించారు. ముందుగా స్వామివారికి సుప్రభాత సేవతో పూజలు జరిపారు. అనంతరం తోమాల సేవ, శ్రీవారి పట్టువస్త్ర సమర్పణతో పాటు పలు సేవలకు సంబంధించి భక్తులకు ఆర్జిత సేవల టికెట్లు అందజేశారు.

నేత్రపర్వంగా అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, జూలై 1 : వరాహలక్ష్మీనృసింహస్వామి ఆర్జిత నిత్య కల్యాణం సోమవారం నేత్రపర్వంగా సాగింది. వేకువజామున సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తి చేశారు. ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. భక్తుల గోత్రనామాలతో అర్చకులు సంకల్పించి విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనములు చేసి షోడశోపచారాలు సమర్పించారు. అనంతరం ఆగమ శాస్త్ర విధానంలో కల్యాణ క్రతువు జరిపారు. మంత్రపుష్పం, కర్పూర నీరాజనాలిచ్చిన తరువాత భక్తులకు శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

ఘనంగా వినాయక ఆలయ వార్షికోత్సవం

భీమునిపట్నం (రూరల్), జూలై 1 : రావాడలో వరసిద్ధి వినాయక, లక్ష్మీ సరస్వతీ అమ్మవార్ల ఆలయ ఆరో వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. తెల్లవారుజామున ఆలయ ధర్మకర్త శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో అన్నసమారాధన చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పి. సురేష్, టి. సూర్యప్రకాశ్, వై. సత్యనారాయణ, పి. అప్పలకొండ, తదితరులు పాల్గొన్నారు.

లలిత త్రిపుర సుందరీదేవికి పూజలు

మధురవాడ, జూలై 1 : జీవీఎంసీ 7వ వార్డు పరిధిలోని మానం ఆంజనేయనగర్‌లో ఉన్న లలిత త్రిపుర సుందరీ సమేత మహాకామేశ్వరస్వామి ఆలయం వార్షిక ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి సోమవారం సామూహిక కుంకుమార్చన చేశారు. ముందుగా మహా కామేశ్వరస్వామికి పంచామృతాభిషేకాలు, గంగా జలం, వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకం జరిపారు. అనంతరం మహిళలతో సామూహిక కుంకుమార్చన,సాయంత్రం హోమం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త బొడ్డేపల్లి సురేష్, కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.

ఘనంగా కనకమాంబ తొలేళ్లు

వెంకోజీపాలెం, జూలై 1 : ఇసుకతోట జాతీయ రహదారి పక్కనున్న కనకమాంబ అమ్మవారి తొలేళ్ల ఉత్సవం సోమవారం ఘనంగా జరిగింది. సీతారామ సేవా మండలి సంఘం ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచి భక్తులు అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, జాకెట్ సమర్పించారు. మంగళవారం ఉదయం నుంచి అమ్మవారికి వార్షిక జాతర మహోత్సవం జరగనున్నట్టు సంఘం సభ్యులు తెలిపారు.

సాగునీటి కాలువ పూడికతీతకు భూమి పూజ

పద్మనాభం, జూలై 1 : మండలంలోని కృష్ణాపురం గ్రామంలో సాగునీటి కాలువ పూడికతీత పనులకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం భూమి పూజ చేశారు. పొట్నూరు వద్ద గోస్తనీ నదిపై ఉన్న కృష్ణాపురం గ్రోయిన్‌కు అనుబంధంగా ఉన్న సుమారు అయిదు కిలోమీటర్ల నిడివి గల ఈ కాలువ పూడికతీత ద్వారా కృష్ణాపురం, పద్మనాభం, ఇసకలపాలెం, అర్చకునిపాలెం, పొట్నూరు తదితర గ్రామాల్లోని ఖరీఫ్, రబీ పంటలకు సాగునీరు అందుతోందని గ్రామస్థులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మొకర లక్ష్మీ భవానీ, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మి, స్థానిక నాయకులు అప్పలనాయుడు (అన్నమయ్య), అచ్చింనాయుడు, పైడినాయుడు, రామసూరప్పుడు పాల్గొన్నారు. కాగా పద్మనాభం మండలానికి అధికారిక కార్యక్రమంలో పాల్గొనడానికి తొలిసారిగా వచ్చిన ఎమ్మెల్యే గంటాను తెలుగు యువత అధ్యక్షుడు కేవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల నాయకులు ఘనంగా సత్కరించారు.

అతిసారపై అవగాహన ర్యాలీ

ఆనందపురం, జూలై 1 : వేములవలసలో స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది అతిసార నివారణపై సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి గంగునాయుడు మాట్లాడుతూ వర్షాకాలంలో అతిసార ప్రబలే అవకాశం ఉందని, నీరు కలుషితం కాకుండా వేడి చేసి చల్లార్చిన నీరు తాగాలన్నారు.

సినిమా గైడ్

- **కల్కి :** మెలోడి, జగదాంబ, రమాదేవి, శారద, సంగం, శరత్, శ్రీరామ, శ్రీకన్య, గోకుల్, కిన్నెర, కామేశ్వరి, శ్రీవెంకటేశ్వర, వెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-1,2 (104 ఏరియా), ఊర్వశి (కంచరపాలెం), సుకన్య (గోపాలపట్నం), మోహిని, శ్రీకన్య (గాజువాక), నటరాజ్-2 (పెందుర్తి), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), అరుణ (పెదగంట్యాడ), గణేష్, సప్తగిరి (తగరపువలస)
- **మహరాజ :** రమాదేవి, తాతా (తగరపువలస), లక్ష్మీకాంత్ కాంప్లెక్స్ (గాజువాక)
- **ప్రభుత్వ జూనియర్ కళాశాల :** లక్ష్మీకాంత్ కాంప్లెక్స్ (గాజువాక)
- **హరోం హర :** రాములమ్మ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో/ రూ.ల్లో)

ఉల్లిపాయలు 35,టమాటా 44, వంకాయలు (తెలుపు) 32, వంకాయలు (నలుపు) 32, బెండకాయలు 22, పచ్చిమిర్చి 92, కాకరకాయలు 48, బీరకాయలు 38, ఆనపకాయలు 18, కాలీఫ్లవర్ 40, క్యాబేజ్ 32, క్యారేట్ 38, దొండకాయలు 22, బంగాళా దుంపలు 32, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 95, అల్లం (పాతది) 145, బరబటి 60, ముల్లంగి 24, నిమ్మకాయలు (కిలో) 75, గోరుచిక్కుడు 38, దోస కాయలు 16, వె ల్లుల్లి (పెద్దవి) 200, కొబ్బరికాయ (పెద్దది) 23, బీన్స్ (పెన్సిల్) 126, పొటల్స్ 32, కీరదోస 32, కాప్సికమ్ 74, పొట్లకాయ (పెద్దది) 20, చేమదుంపలు 40, చిలగడదుంపలు 42, కంద 60, దేముడు చిక్కుడు 84, కొండఉసిరి 75, కరివేపాకు (కిలో) 35, కొత్తిమీర (పెద్దకట్ట) 20, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 34, తోటకూర (కట్ట) 3, మామిడికాయలు 40, బూడిద గుమ్మడికాయ 28, కర్రపెండలం 24, మామిడి అల్లం 70, బొప్పాయి 33, జామకాయలు (కిలో) 48.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	550
విజయనగరం	554
శ్రీకాకుళం	554

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	--	117
ఫారం ధర	--	137
విత్ స్కిన్	--	244
స్కిన్‌లెస్	--	254

మరికొన్ని సిటీ వార్తలు పేజీ Iలో..



28వ వార్డులో పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు



భీమిలిలో పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



16వ వార్డు రజకవీధిలో పింఛన్‌దారుతో మాట్లాడుతున్న కమిషనర్ సాయికాంత్‌వర్మ

పండగలా పింఛన్ల పంపిణీ

తూర్పు, భీమిలి నియోజకవర్గాల్లోని అన్నిచోట్లా పింఛన్ల పంపిణీ పండగలా సాగింది. తెల్లవారుజాము 5 గంటల నుంచే గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయం ఉద్యోగులు ఉదయం 6 గంటలకే పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెంచిన పింఛన్ రూ. 4 వేలతో పాటు గత మూడు నెలలకు వెయ్యి రూపాయల చొప్పున మొత్తంగా ఒకేసారి రూ. 7 వేలు అందుకోవడంతో పేదల కళ్లల్లో ఆనందం కనిపించింది.

భీమునిపట్నం, జూలై 1 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం ఎగువపేటలో ప్రారంభించారు. స్వయంగా ఆయనే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను అందజేశారు. ఈ సందర్భంగా పింఛన్‌దారులు కందివలస అప్పలకొండ, కన్నమ్మను పలకరించి, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్ మొత్తాన్ని రూ. 4 వేలకు పెంచారన్నారు. గత ఐదేళ్ల ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తమకు తెలుసునని, ఆ సమస్యలన్నింటికీ తాము పరిష్కారం చూపుతామని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోరాడ రాజబాబు, చిక్కాల విజయ్‌బాబు, 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ, గంటా నూకరాజు, బీజేపీ నాయకులు కె. రామానాయుడు, వాసుపల్లి గరగయ్య, కాసరపు నాగరాజు, మారోజు సంజీవ్‌కుమార్, పెంటపల్లి యోగేశ్వరరావు, కంచర్ల కామేష్, రాజగిరి రమణ, చురకల రమణ, వాసుపల్లి వంశీ, పుక్కళ్ళ లక్ష్మీకుమారి, పైడిపల్లి ఎల్లయ్యమ్మ పాల్గొన్నారు. 4వ వార్డు టీడీపీ అధ్యక్షుడు పాసి నరసింగరావు ఆధ్వర్యంలో వాసుపల్లి సింహాచలం, కురందాసు నాగమణి, పుక్కళ్ల అమ్మోరుకు రూ. 15 వేలు చొప్పున, గొల్లలపాలెంలో బోదకాలు బాధితుడు బోగ రమేష్‌కు రూ. 10 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కారి అప్పారావు, చీపుళ్ల శ్రీనివాసరావు, మరుపిళ్ల రాజేంద్ర ప్రసాద్, కోడిబోయిన రాంబాబు పాల్గొన్నారు

మేనిఫెస్టో భగవద్గీత వంటిది : గంటా

కొమ్మాది : టీడీపీకి ఎన్నికల మేనిఫెస్టో భగవద్గీత వంటిదని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆయన 5,7వ వార్డు పరిధిలోని స్వతంత్రనగర్ కాలనీలో పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వృద్ధులకు పింఛన్ పథకాన్ని ప్రవేశపెట్టింది టీడీపీ అన్నారు. గతంలో రూ 200 ఉన్న పింఛనును చంద్రబాబు వెయ్యి రూపాయలు చేశారని, ఆ తరువాత రూ. 2 వేలకు పెంచారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం రూ. 2 వేల ఉన్న పింఛన్ మొత్తాన్ని రూ. 3 వేలకు పెంచడానికి ఐదేళ్ల సమయం తీసుకుందని విమర్శించారు. పేదలకు కూడు, గుడ్డ, నీడ కల్పించడమే తమ పార్టీ నినాదమన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ పింఛన్ అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో 5వ వార్డు టీడీపీ అధ్యక్షుడు నాగోతి సత్యనారాయణ, పిళ్లా నరసింగరావు, సీనియర్ నాయకులు మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, పిళ్లా వెంకట్రావు, మన్యాల సోంబాబు పాల్గొన్నారు. ఆరో వార్డులో టీడీపీ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు గరె గురునాథ్ ఆర్‌హెచ్ కాలనీలోనూ, దాసరి శ్రీనివాస్ హౌసింగ్ బోర్డు కాలనీలోనూ, గొలగాని సన్యాసిరావు, లోడగల జానకీరామ్ కొమ్మాది,దేవిమెట్టలోనూ పింఛన్లు అందజేశారు. 5వ వార్డులో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ మొల్లి హేమలత, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, బోయి వెంకటరమణ, బోయి రమాదేవి, మన్యాల సోంబాబు పాల్గొన్నారు.

ప్రజలు సంతోషంగా ఉండాలి : వెలగపూడి

విశాలాక్షినగర్ : ప్రజలతో మమేకమవ్వడమే ప్రభుత్వం లక్ష్యమని తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ అన్నారు. 9వ వార్డులోని జోడుగుళ్లపాలెంలో ఆయన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షుడు అక్కరబోయిన రాంబాబు, గరికిన నూకరాజు, మైలపల్లి శ్రీను, అప్పారావు, బీజేపీ విశాఖ పార్లమెంట్ మహిళా మోర్చా అధ్యక్షురాలు సుజాత పాల్గొన్నారు.

ఎండాడ : జీవీఎంసీ 8వ వార్డులో టీడీపీ వార్డు అధ్యక్షుడు చెట్టుపల్లి గోపి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, సచివాలయం ఉద్యోగులు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు చినగోపి, ఒమ్మి బాబూరావు, పరమేశ్వరరావు, మంగాదేవి పాల్గొన్నారు. అలానే గొల్లల ఎండాడలో జనసేన వార్డు అధ్యక్షుడు శాఖరీ శ్రీనివాస్, టీడీపీ నాయకుడు సారిపిల్లి శ్రీనివాసరావు, ఎండాడ గ్రామంలో చెట్టుపల్లి సన్యాసిరావు పింఛన్లు పంపిణీ చేశారు.

తగరపువలస : తగరపువలస, చిట్టివలస పరిధిలోని ఒకటి, రెండు వార్డుల్లో కూటమి నాయకులు పింఛన్లు పంపిణీ చేశారు. తెల్లవారుజాము నుంచే పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రామ్‌నగర్ : జీవీఎంసీ 28వ వార్డు రామ్‌నగర్‌లో టీడీపీ వార్డు ఇన్‌చార్జి నక్కా కనకరాజు ఆధ్వర్యంలో కూటమి నాయకులు పింఛన్లు పంపిణీ చేశారు. పిఠానిదిబ్బ ప్రాంతంలో ఎమ్మెల్యే వెలగపూడి పింఛన్లు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని చెప్పారు. అనంతరం పింఛన్‌దారులతో కలిసి ఆయన చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగుల సన్యాసిరావు, ఉరుకూటి పైడిరాజు, నడిగట్ల శంకరరావు, శ్రీనివాసరావు, ఇల్లిపిల్లి నరసింగరావు, డిల్లీశ్వరి, నాగుల ఆశ్లేష, లక్ష్మి పాల్గొన్నారు.

సాగర్‌నగర్ : జీవీఎంసీ 8వ వార్డు సాగర్‌నగర్, గుడ్లవానిపాలెం, మునలయ్యపాలెం, సుభాష్‌నగర్, రుషికొండ ప్రాంతాల్లో పింఛన్ల పంపిణీ పండగలా సాగింది. ఉదయం 6 నుంచి సాయంత్రం 5 వరకు 99 శాతం మేర పింఛన్లు పంపిణీ చేశారు. సాగర్‌నగర్ మూడు సచివాలయాలు పరిధిలో ఉన్న 711 పింఛన్‌దారులకు గాను 700 మందికి నగదు అందజేశారు. సాగర్‌నగర్‌లో పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తికి రూ. 15 వేలు పింఛన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు టీడీపీ అధ్యక్షుడు చెట్టుపల్లి గోపి, బి. దొరబాబు, ఆళ్ల వాసు, చిన్నగోపి, బీజేపీ నాయకులు గరికిన ఎల్లాజీ, ఎరుపల్లి లక్ష్మణ, బాబూరావు, పరమేశ్వరరావు, శతపతి మంగాదేవి, సీహెచ్ సన్యాసిరావు, శీరం ధనరత్నం, వాసుపల్లి ధనరాజు, కృష్ణ చిన్న, తదితరులు పాల్గొన్నారు.

98వ వార్డులో 92 శాతం ...

సింహాచలం : జీవీఎంసీ 98వ వార్డులో సచివాలయం ఉద్యోగులు పింఛన్ల పంపిణీని 92 శాతం మేర పూర్తి చేశారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వార్డులోని ఎం. భూలోకతో పాటు నలుగురికి పింఛన్ సొమ్ము అందజేశారు. వార్డులో 16789 మంది పింఛన్‌దారులు ఉండగా 15500 మందికి పంపిణీ చేశారు. మిగిలిన వారికి మంగళవారం ఉదయం ఇవ్వనున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పివి నరసింహం, వార్డు టీడీపీ అధ్యక్షుడు పంచదార్ల శ్రీనివాస్, జనసేన వార్డు అధ్యక్షుడు మజ్జి సూరిబాబు, నాయకులు మజ్జిచంద్ర శ్రీనివాసరావు, సతివాడ శంకరరావు, పట్నాల ధర్మరాజు, సిరిపురపు సురేష్, గుసిడి అవినాష్‌బాబు, రౌతు రాంబాబు, మేకా కాసు గోపాల్, కె. రామకృష్ణ, ముద్దాడ అనిల్ పాల్గొన్నారు.

ఆనందపురం : మండలంలోని 26 పంచాయతీల్లోనూ పింఛన్లు పంపిణీ చేశారు. శిర్లపాలెంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పింఛన్‌దారులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవ్వతాతల కళ్లల్లో ఆనందం చూడడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. ప్రభుత్వం అందజేసిన పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వేములవలసలో ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్, మామిడిలో సర్పంచ్ బలిరెడ్డి మల్లికార్జునరావు, గిడిజాలలో యువ నాయకుడు కోరాడ వైకుంఠరావు, ఆనందపురంలో మాజీ వైస్ ఎంపీపీ మీసాల సత్యన్నారాయణ పింఛన్లు అందజేశారు. చాలాచోట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకాలు నిర్వహించారు.

వెంకోజీపాలెం : ఏయూలోని డాక్టర్ బీఎస్ కృష్ణ లైబ్రరీ వద్ద ఏయూ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో వీసీల రాజీనామాలకు గవర్నర్ ఆమోదం తెలియజేయాలని, ఏయూలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు హరీష్, మురళి, ఆవుల రమేష్, దాస్, శిరీష్, సూరి, పాల్గొన్నారు. 16వ వార్డు ఇసుకతోట ప్రాంతంలో ఎమ్మెల్యే వెలగపూడి పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు నారు గోపి, నాయకులు ముగడ వాసు, మొల్లి శంకర్, మొల్లి శోభ, పల్లా ఉమారాణి, జి. అప్పన్న, నూకరాజు, బంగార్రాజు పాల్గొన్నారు. హెచ్‌బీ కాలనీ రజక వీధిలో పింఛన్‌దారులు ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అలాగే 15వ వార్డులో ఎన్టీఆర్ విగ్రహం వద్ద చంద్రబాబునాయుడు, మోదీ, పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు కూటమి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు బుగత సత్యనారాయణ, నాయకులు మళ్ల రవికుమార్, బోర ధనరెడ్డి, దామోదర్, సీహెచ్ గోవింద్, కె. మహేష్, కర్రి గౌరీ, బీజేపీ నాయకుడు కనకాల పాపారావు, జనసేన నాయకులు యడ్ల కళ, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ శత శాతం పూర్తి కావాలి

నగరంలో పింఛన్ల పంపిణీని శత శాతం పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. ఆయన తూర్పు నియోజకవర్గంలోని 16వ వార్డు రజక వీధిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన రజక వీధిలో ఎదురుపాకల సత్యవతి, పి. చిన్నమ్మలకు పింఛన్ సొమ్ము అందజేశారు. ఈ కార్యక్రమంలో జోన్ 3 జడ్సీ విజయలక్ష్మి, టీడీపీ నాయకులు ముగడ వాసు, నారు గోపి, మొల్లి శోభ, పల్లా ఉమారాణి, జి. అప్పన్న పాల్గొన్నారు.

పద్మనాభం : పద్మనాభంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పూరిపాకలో నివాసం ఉంటున్న దివ్యాంగురాలు సన్యాసమ్మతో మాట్లాడుతూ పింఛను పెంపు ద్వారా కలిగిన ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లా డుతూ పెంచిన పింఛనుతో లబ్ధిదారుల కళ్లల్లో ఎనలేని ఆనందం కనబడుతోందన్నారు. సంక్షేమం అంటేనే టీడీపీ అని చంద్రబాబు పింఛన్ల పెంపు ద్వారా మరోసారి రుజువు చేశారన్నారు. అంతకముందు ఆయన పింఛన్‌దారులతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ గాడు వెంకటప్పడు, టీడీపీ భీమిలి ఇన్‌చార్జి కోరాడ రాజబాబు, ఎంపీడీఓ శైలజ, తహసీల్దారు వెంకటరావు, టీడీపీ మండల అధ్యక్షుడు కె.రమణ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దామోదరరావు, ఎంపీటీసీ సభ్యురాలు కె.లక్ష్మి, మండల ఇన్‌చార్జి వాసు, మాజీ ఎంపీపీ లీలావతి, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు నగేష్‌కుమార్, రమణ, బీజేపీ భీమిలి నియోజకవర్గం కన్వీనరు రామానాయుడు, జనసేన మండల అధ్యక్షుడు రామస్వామినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ చేతల ప్రభుత్వం

మద్దిలపాలెం : కూటమి ప్రభుత్వం ఉత్త మాటలు చెప్పేది కాదని చేతల్లో చూపేదని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. 22వ వార్డులో ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డులో 1186 మంది పింఛనుదా రులు ఉండగా, తొలి రోజు 90 శాతం పంపిణీ చేశామని,మంగళవారం మిగతా వారికి అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బొట్టా వెంకటరమణ, నాయకులు దువ్వి స్వామి, ఒమ్మి అప్పారావు, పోతు వెంకటప్రసాద్, డొక్కర శ్రీను, కోడిబోయిన ఆనంద్, డేవిడ్, జయమ్మ పాల్గొన్నారు. 23వ వార్డులో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి గాలి అప్పలరెడ్డి, మాలతి లక్ష్మి పింఛన్లు పంపిణీ చేశారు.

ఎన్టీఆర్, చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకం

ఆరిలోవ : జీవీఎంసీ 12వ టీడీపీ ఇన్‌చార్జి ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో తోటగరువు ఎర్నిదుర్గమాంబ ఆలయం ఆవరణలో దివ్యాంగులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఒమ్మి సన్యాసిరావు, బైరెడ్డి పోతరెడ్డి, 9 నుంచి 13 వార్డులకు చెందిన దివ్యాంగులు పాల్గొన్నారు.

తూర్పులో 90 శాతం పూర్తి

ఎంవీపీ కాలనీ/ఆరిలోవ/పెదవాల్తేరు : తూర్పులోని 9, 10, 11, 12, 13, 17, 18 వార్డుల్లో పింఛన్ల పంపిణీ చురుగ్గా సాగింది. అక్కడక్కడ సర్వర్‌లో స్వల్ప అంతరాయం మినహా సాయంత్రం వరకు 90 శాతం పంపిణీ పూర్తయ్యింది. సచివాలయం సిబ్బందితో పాటు కొన్నిచోట్ల ఏఎన్ఎంల సహాయం కూడా తీసుకున్నారు. పద్దెనిమిదో వార్డులోని అప్పుఘర్ వద్ద రవాణా శాఖ మంత్రి రాంప్రసాదరెడ్డి పింఛన్లు అందించారు. తొమ్మిదో వార్డులో బుడుమూరి గోవింద్, పదో వార్డులో కార్పొరేటరు మద్దిల రామలక్ష్మి, పదకొండో వార్డులో అచ్యుతరావు, ముగడ రాజారావు, పన్నెండో వార్డులో ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, పదమూడో వార్డులో పి. ధర్మారావు, బాలస్వామి, 18 వార్డులో కార్పొరేటరు గొలగాని మంగవేణి ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ జరిగింది.

21వ వార్డులో పీతల అమరేంద్ర ఆధ్వర్యంలో నాయకులు పింఛన్లు పంపిణీ చేశారు. అలాగే 17వ వార్డు పెదవాల్తేరు, ఆదర్శనగర్‌లోలో చోడె వెంకట పట్టాభి రామ్ ఆధ్వర్యంలో పింఛన్లు ఇచ్చారు..



సాగర్‌నగర్‌లో పింఛన్ తీసుకున్న వారితో కూటమి నాయకులు



12వ వార్డులో పింఛన్‌దారులకు నగదు అందిస్తున్న నాయకులు

నేడు బంగారమ్మ తల్లి పండగ

సింహాచలం, జూలై 1 : వరాహలక్ష్మీనృసింహస్వామి సోదరి, అడివివరం తదితర ఏడు గ్రామాల ప్రజల ఆరాధ్య దేవత బంగారమ్మ తల్లి వార్షిక పండగ మంగళవారం జరగనుంది. ఈమేరకు దేవస్థానం ఈఓ శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో అధికారులు, ఉత్సవ కమిటీ ఛైర్మన్ వెంకటరమణ పర్యవేక్షణలో ఏర్పాట్లు పూర్తి చేశారు.సోమవారం రాత్రి అమ్మవారి శతకంపట్టు గుడి వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పూజారి లండవంశీయులు ప్రధాన ఘటాన్ని శిరస్సున దాల్చగా, గ్రామానికి చెందిన భక్తులు ఇతర ఘటాలను శిరస్సున దాల్చి తిరువీధి ఉత్సవం నిర్వహించారు. మార్గం పొడవునా భక్తులు అఖండ స్వాగతం పలికారు.

స్కేటింగ్ పోటీల్లో ఎండాడ బాలుడి ప్రతిభ

ఎండాడ, జూలై 1 : ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన స్కేటింగ్ క్రీడాకారులకు నిర్వహించిన జోనల్ త్రీ ఛాంపియన్ షిప్ పోటీల్లో ఐదు నుంచి ఏడేళ్ల విభాగంలో గొల్లల ఎండాడకు చెందిన బాలుడు ఒమ్మి తరుణ్ ప్రతిభ చూపి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు, గత నెల 28 నుంచి 30 వరకు ఉడా పార్కులోని రింక్స్‌తో పాటు భీమిలిలోని డ్రీమ్ వ్యాలీ లేఅవుట్ రోడ్డులోని రింక్స్‌లో ఈ పోటీలు నిర్వహించారు. ఇందులో తరుణ్ బంగారు పతకం గెలుపొందాడు. బాలుడితో పాటు కోచ్ కృష్ణకుమార్‌ను విశాఖ డిస్ట్రిక్ట్ రోలర్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు యార్లగడ్డ రమేష్‌చంద్ర, శీలం లక్ష్మణరావు, తదితరులు అభినందించారు.

విద్యాభివృద్ధికి నాయుడు విశేష కృషి

భీమునిపట్నం,జూలై 1 : విద్యాభివృద్ధికి రిటైర్డ్ ఉపాధ్యాయుడు కనకల సన్యాసినాయుడు చేసిన కృషి అభినందనీయమని ఎంపీపీ దంతులూరి వెంకట శివ సూర్యనారాయణరాజు అన్నారు. సోమవారం సాయంత్రం మండల పరిషత్ సమావేశ మందిరంలో సన్యాసినాయుడు, వెంకట రమాకుమారి దంపతులను ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు, జడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, ఎంఈఓ శివరాణి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, గాడు తాతినాయుడు, హెచ్‌ఎం మురళీ మోహన్‌రావు, పీఆర్‌టీయూ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు చంద్రమౌళి, రిటైర్డ్ ఎంఈవో సాయిబాబు, ఎన్జీవో సంఘం మాజీ అధ్యక్షుడు కె.ముత్యాలరావు పాల్గొన్నారు.



సన్మానగ్రహీతతో ఉద్యోగులు

'భారత్ న్యాయ సంహిత చట్టాన్ని రద్దు చేయాలి'

సిరిపురం, జూలై 1 : భారత న్యాయ సంహిత చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద విశాఖ ఆటో రిక్షా కార్మిక సంఘం, మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే భారతీయ న్యాయ సంహిత చట్టాన్ని రద్దు చేయాలన్నారు. ఆ చట్టంలోని సెక్షన్ 106 (1) (2) ప్రకారం యాక్సిడెంట్ కేసుల్లో డ్రైవర్లకు ఏడేళ్ల వరకు జైలు శిక్ష రూ. 10 లక్షల వరకు జరిమానా విధిస్తారని చెప్పారు.

ఘనంగా వైద్యుల దినోత్సవం

ఆనందపురం, జూలై 1 : వేములవలసలో గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది కేవీ దేశాయ్ మాట్లాడుతూ వైద్యులను ప్రాణదాతగా వర్ణించారు. సంపాదనే ధ్యేయంగా కాకుండా పేదలకు సేవ చేయాలన్న తలంపుతో ముందుకు సాగాలన్నారు. అనంతరం ఆర్‌పీఎంల సంఘం స్థాపించి 17 ఏళ్లు పూర్తయిన సందర్భంగా తయారు చేసిన రాష్ట్ర ఫెడరేషన్ జెండాను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఆర్‌ఎంపీల సంఘం అధ్యక్షుడు జంగం జోషి, కార్యదర్శి ఎన్. సుగుణేశ్వరి, కె.ఎన్. రావు, సుధాకర్‌రెడ్డి, రఘు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులకు సన్మానం



రాము, మేఘూరావును సన్మానించిన ఉద్యోగులు

వెంకోజీపాలెం, జూలై 1 : జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సెల్లార్‌లో ఉన్న జెమ్స్ హాల్‌లో డాఫెడర్స్ అసోసియేషన్ సభ్యుల పదవీ విరమణ సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు సీహెచ్ రామనారాయణ, అధ్యక్షుడు నరేష్‌కుమార్ చేతుల మీదుగా ఉద్యోగ విరమణ చేసిన సుంకరి రాము, గడదాసు మేఘూరావు దంపతులను సన్మానించారు.

రక్తికట్టించిన లవకుశ



నాటికలో చివరి ఘట్టం ప్రదర్శన

మద్దిలపాలెం, జూలై 1 : పిఠాపురం కాలనీ కళాభారతి ఆడిటోరియంలో సురభి నాటకోత్సవాల్లో భాగంగా సోమవారం లవకుశ నాటిక ప్రదర్శించారు.చాకలి తాగుబోతు మాటలకు రాముడు సీతను అడవులకు పంపించడం, గర్భవతిగా ఉన్న సీతను మరిది లక్ష్మణుడు అడవుల్లో దింపి వచ్చే సన్నివేశాలు ఆకట్టుకున్నాయి. రాముడుగా నాగబాబు, సీతదేవిగా హరిణి, లవకుశలుగా భవ్యాన్స్, టెన్ని పండు అద్భుత నటనలతో మెప్పించారు.

అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

సింహాచలం, జూలై 1 : వరాహలక్ష్మీనృసింహ స్వామిని సోమవారం ఉదయం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ మయూర్ అశోక్, సీబీఐ జాయింట్ డైరెక్టర్ వీరేష్ ప్రభు (హైదరాబాద్) ఉన్నారు. వారికి ఆలయ ఏఈఓ నక్క ఆనందకుమార్ ఆహ్వానం పలికారు.కప్ప స్తంభం ఆలింగనం చేసుకుని బేడామండప ప్రదక్షిణలు తరువాత అధికారుల గోత్ర నామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేసి శేషవస్త్రాన్ని పర్యవేట్టంగా చుట్టారు. గోదాదేవి దర్శనం తరువాత పండితులు వేదాశీర్వచనాలీయగా, అధికారులు స్వామివారి ప్రసాదాలను అందజేశారు.



కప్ప స్తంభం వద్ద సీబీఐ జేడీ వీరేష్ ప్రభు

సమస్యలు పరిష్కరించాలని వినతి

మద్దిలపాలెం, జూలై 1 : అద్దె బస్సుల డ్రైవర్లు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డికి కార్మిక సంఘాల నాయకులు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు ఆర్‌కేఎస్వీ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ డిపోల్లో పార్శిల్ సర్వీస్, కార్గో హేండిలింగ్, టికెట్స్ కౌంటర్స్, అద్దె బస్సుల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులు,డ్రైవర్లకు కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, సెలవులు వంటి కార్మిక చట్టాలు అమలు చేయడం లేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

అలరించిన నృత్యాలు

సింహాచలం, జూలై 1 : అడివివరం గ్రామ దేవత బంగారమ్మ తల్లి ఉత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో సోమవారం సింహాచలం కూడలిలో ఈ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.